Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

శుక్రవారం, 7 ఫిబ్రవరి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## పీఈ సెట్, ఎడ్‌సెట్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 6: తెలంగాణలో పీఈ సెట్, ఎడ్‌సెట్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి గురువారం విడుదల చేసిం ది. మార్చి 12న పీఈ సెట్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. మార్చి 15 నుంచి మే 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. అపరాధ రుసుముతో మే 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనేందుకు అవకాశం కల్పించామని ఉన్నత విద్యా మండలి వెల్లడిం చింది. జూన్ 11 నుంచి 14 వరకు పీఈ సెట్ పరీక్షలు జరుగుతాయి.



# గీత దాటితే అంతే!

### సమస్యలుంటే అంతర్గతంగా చర్చించుకోవాలి

### ఇక డిన్నర్ మీటింగ్‌లు వద్దు

### సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక

### ఎస్సీ వర్గీకరణపై గజ్వేల్‌లో, కులగణనపై సూర్యాపేటలో బహిరంగ సభలు ఖర్గే, రాహుల్‌గాంధీని ఆహ్వానించాలని నిర్ణయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** కాంగ్రెస్ శాసనసభాపక్ష సమా వేశం హాట్ హాట్‌గా సాగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనపై సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు రావడంతో పాటు ఇటీవల ఎమ్మెల్యేల రహస్య భేటీపై గురువారం సీఎల్పీ సమావేశంలో తీవ్ర చర్చ జరిగింది. కులగణనను వ్యతిరేకించడమే కాకుండా కులగణన ప్రతులను కాల్చివేసిన పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీకి పలువు రు ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేసినట్లుగా తెలిసింది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందిస్తూ పార్టీలో ఎంత పెద్ద నాయకులైనా పార్టీ గీత దాటొద్దని హెచ్చరించారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను కేబినెట్‌లో ఆమోదం పొందాక సొంత పార్టీ నుంచే విమర్శలు వినిపిస్తే ప్రజలోకి తప్పుడు సంకేతాలు వెళ్లుతాయని, వాటి ని బయట మాట్లాడొద్దని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. జడ్చర్ల ఎమ్మె ల్యే అనిరుద్‌రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యేల సమావేశం అంశంపైన చర్చ జరిగింది. తమ సమావేశంలో ఎలాంటి రాజకీయం లేదని, డిన్నర్ కోసమే కలిశామని ఎమ్మె ల్యే అనిరుద్‌రెడ్డి, మరి కొందరు వివరణ ఇచ్చారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ పార్టీలో ఏమైనా అంతర్గత సమస్యలుంటే చెప్పుకోవడానికి తనతో పాటు పీసీసీ అధ్య క్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ అందుబాటులో ఉంటామన్నారు. అవసరమైతే ఏఐసీసీ అధ్యక్షు డు మల్లిఖార్జున ఖర్గేను కలిసి కూడా సమస్యలు చెప్పుకోవచ్చని సీఎం సూచించా రు. ఇక నుంచి డిన్నర్ మీటింగ్‌లు పెట్టుకోవద్దని, అవసరమైతే గాంధీభవన్‌లో అందరూ కూర్చొని సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సీఎం హితవు పలికారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు కొన్ని ఇబ్బందులు ఉంటాయని, వాటిని పరిష్కరించుకుని ముందుకు వెళ్లాలన్నారు. పార్టీలో కార్యకర్త నుంచి నాయకుడి వరకు కలిసి కట్టుగా ఉంటేనే అన్నింటిలో విజయం సాధించడానికి అవకాశం ఉంటుందని సీఎం సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

**అసైన్డ్ భూముల కబ్జాపై విచారణ..**

బీఆర్ఎస్ హయాంలో జరిగిన అసైన్డ్ భూముల కబ్జాపై విచారణ జరిపిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగా సమాచారం. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు పేదల కిచ్చిన అసైన్డ్ భూములను కొందరకు బీఆర్ఎస్ నాయకులు కబ్జాలు చేశారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి, దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఆధారాలతో సహా వినతిపత్రాలు అందజేశారు. పఠాన్‌చెరు నియోజక వర్గంలోని అమీన్‌పూర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బినామీలు అసైన్డ్ భూములను అక్రమించారని, దీనిపై విచారణ జరపాలని గతంలో కోరితే పట్టించుకోలేదని, వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని సీఎం దృష్టికి - మిగతా 2వ పేజీలో

### కేసీ వేణుగోపాల్‌తో సీఎం భేటీ

కులగణన, వర్గీకరణ, స్థానిక ఎన్నికలపై చర్చ
నేడు ఖర్గే, రాహుల్‌తోనూ సమావేశం

మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవులు, పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చ




### ఫిబ్రవరి మొదటి వారంలోనే రికార్డుస్థాయిలో విద్యుత్ డిమాండ్

# 15,752 మెగావాట్లు!

**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** రాష్ట్ర చరిత్రలో అత్యధిక విద్యుత్తు డిమాండ్ 15,752 మెగావాట్లు నమోద య్యింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన ప్పటి నుంచి ఇదే అత్యధికం. అయితే ఫిబ్రవరి మొదటి వారంలోనే ఈసారి ఆ రికార్డులన్నింటినీ చెరిపేస్తూ కొత్త రికార్డు 15,752 మెగావాట్లుగా గురువారం (6.2.2025) నాడు నమోదవ్వడం గమనార్హం. ఇంతకు ముందు అత్యధిక విద్యు త్తు డిమాండ్ రికార్డు 15,623 మెగావాట్లు 8.3.2024 నాడు నమోద య్యింది. గడిచిన పద్నాలుగు నెలలుగా ప్రభుత్వం (విద్యుత్తు శాఖ) తీసుకుంటున్న చర్యలతో గృహ, వాణిజ్య, వ్యవ సాయ, పారిశ్రామిక రంగాలకు నిరంతరాయంగా విద్యుత్తును అందిస్తున్నామని సీఎండీ కృష్ణభాస్కర్ తెలిపారు. గడిచిన రెండు నెలల్లో.. (డిసెంబర్ 20224, జనవరి 2025) నమోదైన విద్యుత్తు డిమాం డ్‌ను ఏడాది క్రితంనాటి గణాంకాలతో పోల్చితే గణనీయమైన డిమాండ్ నెలకొందని తెలిపారు. 2023 డిసెంబర్‌లో 12,666 మెగావాట్ల గరిష్ట డిమాండ్ రాగా.. సగటున రోజుకు 207.68 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగించా మన్నారు. అదే 2024 డిసెంబర్‌లో 14,375 మెగావాట్లు (13.49 శాతం ఎక్కువ), సగటున 235.25 మిలియన్ యూనిట్లు (13.28 శాతం ఎక్కువ) వినియోగించామని సీఎండీ తెలిపారు. అలాగే ఈ జనవరిలో నమోదైన డిమాం డ్, వినియోగంలోనూ వరుసగా 10.10 శాతం, 7.17 శాతం ఎక్కువ నమోదైనట్టుగా తెలిపారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని 17,000 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌నుకూడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేలా డిస్కంలు అన్ని రకాల చర్యలు తీసుకున్నాయని, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాల ద్వారా, ఎక్స్ఛేంజీల ద్వారా కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేసినట్టు వివరించారు.

**రూ. వేయి కోట్లు ఆదా..:** థర్మల్ కేంద్రాల్లో ఉత్పత్తి అయ్యే విద్యుత్తు ఖర్చు కన్నా.. బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసే విద్యుత్తు చవగ్గా దొరుకుతుందని.. అందువల్ల గడిచిన 13 నెలల్లో రూ. వేయి కోట్లు ఆదా చేయగలిగామని సీఎండీ వివరించారు. లాంగ్‌టర్మ్ అగ్రిమెంట్లన్నీ రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయిస్తుందని.. ఈ నేపథ్యంలో విద్యుత్తు తగినంత సరిపోకపోతే పవర్ ఎక్స్ఛేంజీలో కొనుగోలు చేస్తామని తెలిపారు. డిస్కంలు తాత్కాలిక కొరతను పూడ్చడానికి పవర్ ఎక్స్ఛేంజీల నుంచి కొనుగోలు చేస్తాయని, తద్వారా ధరకూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కొనుగోలు ఆ రాష్ట్రం లో అందుబాటులో ఉన్న విద్యుత్తుపై ఆధారపడి ఉంటుంద న్నారు. థర్మల్ విద్యుత్తు కేంద్రాలను బ్యాక్‌డౌన్ చేసినప్పుడు అయ్యే స్థిరధరలతో పోల్చితే.. పవర్ ఎక్స్ఛేంజీల్లో కొనుగోలు ధర తక్కువగా ఉంటే సంస్థలకు ఆదా జరుగు తుందని తెలిపారు. డిసెంబర్, జనవరి నెలల్లో ఇదే జరిగిందని ఉదాహరణగా వివరించారు. డిసెంబర్ ఎక్స్ఛేంజీలో కొనుగోలు చేసిన విద్యుత్తు సగటున యూనిట్‌కు రూ. 2.69 పైసలకు, అలాగే జనవరి సగటున యూనిట్ రూ. 2.82 పైసలకు లభించిందన్నారు. రెండు నెలల్లో విద్యుత్తు కేంద్రాలను బ్యాకింగ్‌డౌన్ చేయడం ద్వారా రూ. 3.97 పైసలు, రూ. 4.18 పైసల కంటే తక్కువ ధరకే ఎక్స్ఛేంజీలో కొనుగోలు చేశామన్నారు. దీనివల్ల డిసెంబరులో రూ. 196.68 కోట్లు, జనవరిలో రూ. 185.27 కోట్లను ఆదా చేయగలిగామని సీఎండీ వివరించారు. ఇలా 2023 డిసెంబరు నుంచి 2025 జనవరి వరకు రూ. 982.66 కోట్లు ఆదా చేయగలిగామని పేర్కొన్నారు.

# తెలంగాణకు కేంద్రం నిధులు

రవాణా శాఖ నిబంధనల మేరకు 3 మైల్ స్టోన్స్
రూ.176 కోట్ల ఇన్సెంటివ్ పొందిన తెలంగాణ
100 శాతం వాహన పన్ను వసూళ్లు,
ప్రభుత్వ, ప్రైవేట్ వెహికిల్ స్క్రాపింగ్‌లో అత్యుత్తమ పనితీరు



**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** తెలంగాణ రవాణా శాఖ అత్యుత్తమ పనితీరును ప్రదర్శించింది. దీంతో కేంద్ర రవాణా శాఖ రాష్ట్ర రవాణా శాఖకు నజరానా అందించింది. రాష్ట్రం లో వంద శాతం ఆర్టీఏ ట్యాక్స్ వసూలుతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ వాహనాల స్క్రాపింగ్ లక్ష్యాన్ని సైతం చేరుకోవడంతో పాటు ప్రభుత్వ వాహనాల స్క్రాపింగ్ ప్రణాళికను సైతం సిద్ధం చేసినందుకు కేంద్రం తెలంగాణకు ప్రత్యేకంగా నిధులు అందజే సింది. కేంద్రం నిర్దేశించిన 3 ఇనీషియేటివ్స్, మైల్‌స్టోన్స్‌లో తెలంగాణ ఉత్తమ పనితీరు చూపి కేంద్రం నుంచి నిధులు రాబట్టింది. తన అత్యుత్తమ పని తీరుతో మొత్తంగా తెలంగాణ రవాణా శాఖ రూ.176.5 కోట్ల నజరానా సాధించింది.

**ఇనీషియేటివ్ ఏ మైల్ స్టోన్ 1:** ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను రాయి తీ ప్రకటించడంతో పాటు - మిగతా 2వ పేజీలో

### ఫిరాయింపు ఎమ్మెల్యేలపై

# వేటు తప్పదు

- ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- యూజీసీ నూతన నిబంధనలు సమాఖ్య స్ఫూర్తికి విఘాతం
- రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని, హక్కులను హరిస్తే ఊరుకోం
- ఢిల్లీలో మీడియాతో కేటీఆర్ ధర్మేంద్ర ప్రధాన్, గడ్కరీతో భేటీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ఫిరాయింపు ఎమ్మెల్యే లపై వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నా రని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. పార్లమెంట్ ఎదుట విజయ్ చౌక్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఇటీవలే సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని, వారికి నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడేలా సుప్రీంకోర్టులో కొట్లాడతామన్నారు. అంతకుముందు ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సమావేశమైంది. సిరిసిల్ల వరకు నిర్మాణమవు తున్న జాతీయ రహదారి 365-బీని వేముల వాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరీని కోరామన్నారు. మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారి 63ని దానితో అనుసం ధానం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన అధీనంలోకి తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్లకు అప్పగించడం సరికాదన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిబంధనలు తెస్తే సహించేది లేదన్నారు. యూజీసీ నిబంధనల్లో మార్పులపై బీఆర్ఎస్ నేతృత్వంలోని ఆరు పేజీలతో కూడిన విద్యారంగ నిపుణుల - మిగతా 2వ పేజీలో

# కులగణనను సరిచేయాల్సిందే

మూసీ ప్రక్షాళనతో పేదల జీవితాల్లో మార్పు
వారికి అన్నివిధాలుగా భరోసా ఇస్తాం
ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 6:** మూసీ నది ప్రక్షాళనతో పేదల జీవితాలు పూర్తిగా మారిపోతాయని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులను స్పీకర్ గడ్డం ప్రసా మండలి చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌తో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు ప్రారం - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగొంతుక - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 7 ఫిబ్రవరి, 2025

# కులగణనను సరిచేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

హిమాయత్‌సాగర్ వద్ద ఫిల్టర్ బెడ్‌తో పాటు బండ్లగూడ నగరపాలక సంస్థ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆ మాట్లాడుతూ.. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఇబ్బం దులు లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మూసీ బాధి తులను ఇబ్బంది పెట్టే ప్రతి పక్షాలు సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నాయని తెలియజే శారు. మూసీలో ఇళ్లు కోల్పోతున్న వారికి విశ్వాసం, భరోసా కల్పించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. పట్టణ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో గోదావరి నదీ జలాలు నగరానికి తీసుకొచ్చి సరఫరా చేస్తున్నట్లు వివరించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత జంట నగరాలకు మూసీ నదిని జీవనదిని చేయడానికి ఏడు టీఎంసీల నీటిని తీసుకొచ్చి శుద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలో గతంలో మిగిలిపోయిన రూ.215 కోట్ల పనులను పూర్తి చేశామని స్పష్టం చేశారు.

**మూడు రిజర్వాయర్లు ప్రారంభం**

ఓఆర్ఆర్ వరకు తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు కొత్తగా ఏర్పడిన కాలనీలకు సైతం తాగునీరు సరఫరా చేసేందుకు జలమండలి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మూడు రిజర్వాయర్లను నిర్మించారు. వాటిని మంత్రి శ్రీధర్‌బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రారంభించారు. హిమాయత్‌సాగర్, బుద్వేల్, గండిపేటలో నిర్మించిన 11 ఎమ్మెల్డీల మూడు ప్రెషర్ ఫిల్టర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, తెలంగాణ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర, మాజీ మేయర్లు లతాప్రేమ్‌గౌడ్, మహేందర్‌గౌడ్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్లు సుదర్శన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కేంద్రం నిధులు

(మొదటి పేజీ తరువాయి)

విజయవంతంగా అమలు చేస్తున్నందుకు మైల్ స్టోన్ 1 సాధించినట్టుగా ప్రకటించిన కేంద్ర రవాణా శాఖ, అందుకు అనుగుణంగా రూ.50 కోట్ల నిధులను తెలంగాణకు కేటాయించింది.

**మైల్‌స్టోన్ 2:** 1,000 ప్రభుత్వ వాహనాల స్క్రాపింగ్ కోసం ప్రత్యేకంగా ప్రణాళికను విడుదల చేయడం, 2114 ప్రభుత్వ వాహనాలను స్క్రాపింగ్ చేసినందుకు, 2,005 కాలం చెల్లిన వాహనాలను స్క్రాపింగ్ చేసినందుకు (95 శాతం టార్గెట్ పూర్తి) కేంద్రం రూ.75 కోట్లు విడుదల చేసింది. మైల్‌స్టోన్ 2 ద్వారా 1.5 రెట్లు ప్రయోజనం చేకూరింది.

**ఇనీషియేటివ్ బీ మైల్ స్టోన్ 1:** 21 ప్రాధాన్య కేంద్రాలు, 16 ప్రాధాన్యత లేని కేంద్రాల్లో 37 ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ల (ఏటీఎస్) ఏర్పాటుకు తెలంగాణ రవాణాశాఖ సిద్ధమైన నేపథ్యంలో వాటి ఏర్పాటుకు గానూ కేంద్రం రూ.51.5 కోట్లు కేటాయించింది.

**రవాణా శాఖ పనితీరు వల్లే నిధులు..:** తాము నిర్దేశించిన నిబంధనల మేరకు తెలంగాణ రవాణాశాఖ పనిచేస్తున్న నేపథ్యం లో కేంద్రప్రభుత్వం పెద్దఎత్తున నిధులు విడుదలచేసింది. ఈ నిధులు తెలంగాణ రవా ణా శాఖ బలోపేతానికి ఎంతో ఉపయోగపడనున్నాయి. ఏటీఎస్ ఏర్పాటు, కాలం చెల్లి న వాహనాలను తొలగించి వాహన కాలుష్యాన్ని, ప్రమాదాలను తగ్గించేందుకు అవ కాశం ఏర్పడింది. మరోవైపు ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను రాయితీ వల్ల పెద్దఎత్తున వీటి కొనుగోలు పెరిగి వాహనాల కాలుష్యం భా రీగా తగ్గే వీలుంది. తెలంగాణ ప్రభుత్వం తీ సుకుంటున్న చర్యల వల్లే ఇది సాధ్యమైందని రవాణా శాఖ అధికారులు అంటున్నారు.

**ఏటీఎస్ ఏర్పాటుతో..** :తెలంగాణలో ఏర్పాటు చేయనున్న 37 ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ల (ఏటీఎస్) వల్ల వాహనాల కండీషన్‌ను తెలుసుకునే వీలు ఏర్పడుతుంది. బ్రేకులు, లైట్లు, కాలుష్య విడుదల స్థాయి, వాహన ఫిట్‌నెస్‌ను పరీక్షించి వాటిని నడిపేందుకు అనుగుణంగా ఉంటేనే అనుమతిస్తారు. మ్యానువల్ టెస్టిం గ్ కంటే ఏటీఎస్ ద్వారా కచ్చితమైన ఫలితాలు వస్తాయి. తద్వారా ప్రమాదాలు తగ్గడంతో పాటు వాహన కాలుష్యాన్ని నియంత్రించే వీలుంటుంది. వాహనాల నిర్వహణకు అవకాశం ఏర్పడి వాటి జీవితకా లాన్ని పెంచే అవకాశం లభిస్తుంది.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

సలహాలు, సూచనలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కేటీఆర్ అందజేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి హక్కులకు భంగం వాటిల్లకుండా యూజీసీ నూతన నిబంధనలు రూపొందించాలని కేటీఆర్ కోరారు. కేంద్రమంత్రులను కలిసిన బీఆర్ఎస్ బృందంలో ఎంపీలు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సంజయ్ కుమార్ తదితరులున్నారు.

**రాష్ట్రంలో పడకేసిన పాలన:** రాష్ట్ర సచివాలయంలోనే కాక గ్రామ సచివాలయాల్లో కూడా పాలన పడకేసిందని, ప్రజల కష్టాలు తీరేదెలాగంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన పల్లె ప్రజలకు కష్టాలు తెచ్చిందన్నారు. సీఎం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని, గ్రామాల్లో సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.

# నాగయ్య మరణం ప్రభుత్వ హత్యే..

### మాజీ మంత్రి హరీశ్ రావు రూ.25 లక్షల పరిహారం ప్రకటించాలని డిమాండ్

### ఇందిరమ్మ ఇల్లు రాలేదన్న బాధతో నాగయ్య ఆత్మహత్య



**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** ములుగు జిల్లా బుట్టాయిగూడెంకు చెందిన కుమ్మరి నాగయ్య మరణం ప్రభుత్వ హత్యేనని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేదనే ఆవేదనతో ములుగు జిల్లా బుట్టాయిగూడెంలో గత నెల 23న నిర్వహించిన గ్రామసభలో నాగయ్య పురుగు మందు తాగాడు. అప్పట్నించి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగయ్య గురువారం మరణించాడు. ఈ ఘటనపై ఎక్స్ వేదికగా స్పందించిన ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. గ్రామ సభ పేరిట ప్రభుత్వం నాగయ్య కుటుంబంలో నిప్పులు పోసిందని మండిపడ్డారు. నాగయ్య భార్య, ముగ్గురు కుమార్తెలకు దిక్కు ఎవరిని ప్రశ్నించారు. నాగయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని, రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రజల పాలిట అభయ హస్తం కాదని, భస్మాసుర హస్తమని హరీశ్ వ్యాఖ్యానించారు. కాగా, మధ్యాహ్న భోజనం బాలేదని నారాయణపేట జిల్లా కోస్గి మండలంలోని చెన్నారం పాఠశాల విద్యార్థులు రోడ్డెక్కడం విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి పని తీరుకు నిదర్శనమని హరీశ్ ఎద్దేవా చేశారు. ఇక, రాష్ట్రాలకు వాటా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే సెస్, సర్‌చార్జీలు పదేళ్లలో భారీగా పెరగడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పన్నుల్లో వాటాలు ఇవ్వకపోవడం వల్ల రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. 2013-14లో రూ.1.08 లక్షల కోట్లుగా ఉన్న ఈ పనులు 2026నాటికి రూ.5.56లక్షల కోట్లకు చేరనున్నాయని తెలిపారు. రాష్ట్రాలకు వాటా ఇవ్వడంపై కేంద్రం పునఃపరిశీలన చెయ్యాలని కోరారు.

# గీత దాటితే!

తీసుకెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా పేదల కోసమే ఆలోచన చేస్తుందని, ప్రభుత్వ భూములు కబ్జాకు పాల్పడిన వారిలో ఎవరున్నా సహించేది లేదని సీఎం హెచ్చరించినట్లు తెలిసింది.

**సమన్వయంతో ముందుకెళ్లాలి : దీపాదాస్ మున్షీ**

మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు పార్టీ నాయకులు నుంచి కార్యకర్తల వరకు సమన్వయంతో ముందుకు వెళ్లాలని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ సూచించారు. పార్టీ నిర్ణయాలపై బహాటంగా విమర్శలు చేయవద్దన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల రహస్య సమావేశంపైన ఆమె ఆరా తీసినట్లుగా తెలిసింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులు, ఎమ్మెల్యేలతోనూ సమస్యలుంటే.. వారితో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేల రహస్య సమావేశం అనేది జరగలేదని, ఎమ్మెల్యేలు కలిసి డిన్నర్ చేస్తే తప్పేంటన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు క్రమశిక్షణ కింద నోటీసు ఇచ్చామన్నారు. ఒక వేళ నోటీసు రాలేదంటే మళ్లీ ఇస్తామన్నారు. మల్లన్న నుంచి వివరణ వచ్చాక చర్యలు ఉంటాయని తెలిపారు.

**డిప్యూటీ సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

సీఎల్పీ సమావేశంలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వర్గీకరణ, కుల గణనపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బందికరంగా ఉందని, అయినప్పటికి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రభుత్వం ముందుకు తీసుకెళు తోందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని, అందుకనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, కులగణన చేపట్టిందన్నారు. కులగణనతో బీసీల రిజర్వేషన్లు పెరుగుతాయని, వీటన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని భట్టి సూచించారు.

**గజ్వేల్, సూర్యాపేటలో సభలు**

దశాబ్దాల పాటు పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణ, కులగణన అంశాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని పరిష్కరించిందని, అందుకు రాష్ట్రంలో రెండు భారీ బహిరంగ సభలను ఈ నెలలోనే ఏర్పాటుచేయాలని సీఎల్పీ సమావేశంలో నిర్ణయిం చారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను ఆహ్వానిం చి గజ్వేల్‌లో, బీసీ కుల గణనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆహ్వానించి సూర్యాపేటలో సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. బీజేపీతో లోపాయికారి ఒప్పందం కోసమే కేటీఆర్ ఢిల్లీకి పోయారని విమర్శించారు. ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలు నివృత్తి చేశామని, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించినట్లు చెప్పారు. కులగణన విషయంలో బీసీ సంఘాలను తప్పుదోవ పట్టించే విధంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. వర్గీకరణ, కులగణనపై ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు.

**స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం పదవులు..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఇది పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉం డేలా, బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా చూ డాలని ఎమ్మెల్యేలను సీఎం ఆదేశించారు. బీసీ నాయకత్వాన్ని ముందుకు తేవడానికి, వారికి అధికారంలో మద్దతుగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.

**పాత, కొత్త నేతలు సమన్వయంతో పని చేయాలి..**

స్థానిక సంస్థల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని అందుకు పాత, కొత్త నేతలు సమన్వయంతో పనిచే యాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. పార్టీ నేతలు, కేడర్ అంతా ఒకతాటిపై నిలిచి పనిచేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం మరింత బలపడుతుందని అభిప్రాయ పడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయమే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో మరింత దృఢంగా నిలిచేలా చేస్తుందని, అందుకు ప్రతి నియోజకవర్గంలో సమర్థవంతమైన ఎన్నికల ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ పథకాలను గట్టిగా ప్రచారం చేయాలన్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రభావాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతీ స్థాయిలో విజయం సాధించే బాధ్యత ఎమ్మెల్యేలపైనే ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కులగణన, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశాలు చారిత్రాత్మక నిర్ణయాలని, వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. మండలాల వారిగా సమావేశాలు నిర్వహించే బాధ్యతలను డీసీసీ అధ్యక్షులు తీసుకో వాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ బలోపే తానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం పూర్తి స్థాయి లో పని చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో కాంగ్రెస్ బలా న్ని పెంపెందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఏకగ్రీవ విజయం సాధించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. ఏడాదిలో ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాలతో పాటు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలును వేగవంతం చేయాలని సీఎం సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి, వివిధ నిర్మాణలకు అనుమతులు మంజూరు చేయడం, నిధులు కేటాయింపు కోసం తక్షణమే మంత్రును కలవాలన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసాతో పాటు ఉచిత కరెంట్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం తదితర పథ కాలను ప్రజలకు వివరించాలన్నారు.

## కేసీ వేణుగోపాల్‌తో సీఎం భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** ఏఐసీసీ ప్రధాన కార్య దర్శి, పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహే శ్‌కుమార్‌గౌడ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఢిల్లీలో భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులతోపాటు రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశాలపై కేసీ వేణు గోపాల్‌తో చర్చించారు. వీటితోపాటు పీసీసీ కార్య వర్గ కూర్పు, త్వరలో జరగబో యే స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుస రించే వ్యూహాలపై చర్చిం చినట్లు తెలిసింది. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కు మార్‌గౌడ్ నియమితులైన నాలుగు నెలలు గడుస్తు న్నప్పటికీ పూర్తి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయలేదు. ఇంకా పాత కార్యవర్గాన్నే కొనసాగిస్తున్నారు. కొత్త కార్యవర్గంలో చోటుకు చాలామంది ప్రయత్నిస్తు న్నారు. మంత్రులు, జిల్లాలకు చెందిన సీనియర్ నాయకులతో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఇప్పటికే సలహాలు, సూచనలు తీసుకుని ఒక నివేదిక తయారుచేశారు. నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్ఠానం నుంచి గ్రీన్ సిగ్నల్ తీసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు. మరో ప్రధానమైన అంశం మంత్రివర్గ విస్తరణపై ఈ టూర్‌లో తుదినిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏడాదికా లంగా మంత్రివర్గంలో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. వీటి కోసం డజన్ మంది ఎమ్మెల్యేలు పోటీపడుతున్నారు. సామాజిక సమీకర ణలను పరిగణలోకి తీసుకోవడంతో పాటు ఇప్పటి వరకు మంత్రివర్గంలో చోటు దక్కని జిల్లాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలనే ఆలోచనతో ఉన్నారు. వీటన్నింటిపై పార్టీపెద్దలతో చర్చించి తుదినిర్ణయం తీసుకుంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీస్

### బీసీ కులగణన నివేదికపై వ్యాఖ్యల మీద 12లోగా వివరణ ఇవ్వాలి: కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** బీసీ కుల గణన నివేదికపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ సీహెచ్.నవీన్ (తీన్మార్ మల్లన్న)కు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. కులగణన పూర్తి చేసి చరిత్ర సృష్టించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందిన సమయంలో పార్టీ నిబంధనలు ఉల్లంఘించి విమర్శలు చేయడాన్ని టీపీసీసీ తీవ్రంగా పరిగణించింది. రాహుల్ గాంధీ ఆదేశాలు, పార్టీ అధినాయకత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా పరుష పదజాలంతో చేసిన వ్యాఖ్యలపై ఈ నెల 12లోగా వివరణ ఇవ్వాలని తీన్మార్ మల్లన్నను ఆదేశిస్తూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి షోకాజ్ నోటీసు జారీచేశారు. కుల గణన నివేదికపై బీసీల మనోభావాలకు తూట్లు పొడిచేలా చేసిన వ్యాఖ్యలపై క్రమశిక్షణ కమిటీకి పార్టీ శ్రేణులతో పాటు ఓబీసీ సంఘాల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని నోటీసు జారీ చేస్తున్నట్లు చిన్నారెడ్డి స్పష్టం చేశారు. కులగణన నివేదికపై మంత్రివర్గంలో చర్చించిన తర్వాత 10 శాతం ముస్లిం వర్గాలతో కలిపి రాష్ట్రంలో 56 శాతానికి పైగా బీసీలు ఉన్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో ప్రకటించారన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీగా బాధ్యతలను విస్మరించి, పార్టీ ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా మాట్లాడడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు షోకాజ్ నోటీసులో పేర్కొన్నారు. 12లోగా సరైన వివరణ అందించాలని, లేని పక్షంలో పార్టీ నిబంధనలకు అనుగుణంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని నోటీసులో స్పష్టం చేశారు.

# రేవంత్ సర్కారు నిర్లక్ష్యం.. 'పాలమూరు'కు శాపం

### సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే ఉద్యమిస్తాం: కవిత



**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** పాలమూరు ఎత్తిపోతలను 14 నెలలుగా రేవంత్ సర్కారు కోల్డ్‌స్టోరేజీలో పెట్టిందని, ప్రభుత్వ నిర్లక్ష్యం పాలమూరుకు శాపంగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కేసీఆర్ ముందుచూపుతో పాలమూరుకు 90 టీఎంసీల నికర జలాలు కేటాయించి ప్రాజెక్టును గట్టెక్కించే ప్రయత్నంచేస్తే.. కేంద్రం అనుమతులు సాధించడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలి కొదిలేసిందని గురువారం 'ఎక్స్' వేదికగా ఆమె ఆరోపించారు. కృష్ణా జలాల నీటి కేటాయింపులు తేలేవరకు పాలమూరు-రంగారెడ్డికి జాతీయహోదా ఇవ్వలేమని పార్లమెంటు సాక్షిగా కేంద్రం తేల్చి చెప్పిందన్నారు. నల్లమల బిడ్డననిచెప్పే రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి ఈ ప్రాజెక్టు విషయంలో తేలిపోయిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని, కేసీఆర్‌పై కక్షతో సజీవ జలధారను వట్టిపోయేలా చేశారన్నారు. ఇదిలా ఉండగా.. రైతుభరోసా నిధుల విడుదలపై తాత్సారం చేస్తున్నారని, మాజీ సర్పంచులకు బకాయిపడిన బిల్లుల గురించి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కవిత ఆరోపించారు. గురువారం పలువురు మాజీ సర్పంచులను కవితను ఆమె నివాసంలో ప్రత్యేకంగా కలిశారు. ప్రభుత్వం తక్షణమే సర్పంచులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయడంతోపాటు రైతు భరోసా డబ్బులు వేయాలని.. లేకుంటే ప్రభుత్వంపై ఉద్యమిస్తామని ఈ సందర్భంగా కవిత హెచ్చరించారు.

# చేసింది చెప్పుకోలేకపోయాం!

### రైతు సంక్షేమానికి ఎంతో చేశాం..

### కులగణన, వర్గీకరణ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

### రుణమాఫీ చేసినా ప్రజల నుంచి సానుకూల స్పందనలేదు:రాజగోపాల్‌రెడ్డి

### డిన్నర్ చేయడానికే కలిశాం:అనిరుధ్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అనుకున్న స్థాయిలో జనంలోకి తీసుకెళ్లలేదని, ఈ విషయంలో విఫలమయ్యామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసాతో పాటు రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించామని, సన్నాలకు బోనస్ ఇచ్చామని తెలిపారు. ఎన్‌హెచ్‌ఆర్డీలో గురువారం జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ, కులగణన అంశాలను ఆయా వర్గాల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను పార్టీపరంగా అమలు చేస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ చేసినప్పటికీ జనం నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రాలేదని అభిప్రాయపడ్డారు. మిగిలిన వారికి కూడా రుణమాఫీ చేయాలని సూచించారు. కొంతమంది ఎమ్మెల్యేలను డిన్నర్ చేయడానికే కలిశామని, ఆ భేటీలో ఎలాంటి రహస్యం లేదని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. తనకు పర్సనల్‌గా పైరవీలు లేవని, మంత్రులతో విభేదాలున్నట్లు వస్తు న్న వార్తల్లో నిజం లేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, పనుల విషయంలో మాత్రమే మాట్లాడుకున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లా డుతూ.. తమకు ఎలాంటి రహస్య సమావేశాలు లేవని చెప్పారు.జిల్లాలో ఏమైనా సమస్యలుంటే పార్టీపెద్దలకు చెప్పాలని సీఎం సూచించారని ఆయన తెలిపారు.

**తీన్మార్ మల్లన్నతోపాటు కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు దూరం**

సీఎల్పీ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరుకాలేదు. బీసీ కులగణనపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించడంతో.. ఆయనకు పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇక బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలు కూడా సీఎల్పీ సమావేశానికి దూరంగా ఉన్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం కింద అనర్హత వేటు వేయాలని కేటీఆర్ సుప్రీంకోర్టులో కేసు వేయగా.. అసెంబ్లీ కార్యదర్శి ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు కూడా జారీ చేశారు. ఇప్పుడు సీఎల్పీ సమావేశానికి హాజరైతే.. కాంగ్రెస్‌లో చేరినట్లుగా మరొక ఆధారం ఉంటుందని సీఎల్పీ సమావేశానికి దూరంగా ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యమైంది

**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సంబురాలు**

**రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యమైందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. 30 ఏళ్లుగా సాధ్యం కాని వర్గీకరణను సీఎం రేవంత్ రెడ్డి ఏడాదిలోనే పరిష్కారం చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి దళితుల పక్షపాతిగా ఉంటూ వస్తుందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపడం పట్ల హర్షిస్తూ ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కొన్నిసంవత్సరాల మాదిగ జాతి ఆశను ఆకాంక్షను, కలను సాకారం చేస్తూ చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకొని ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపి మాదిగజాతి ఔన్నత్యాన్ని పెంచి జాతి ఆకాంక్షలను నెరవేరుస్తున్న మన బాహుబలి సాహస వీరుడు రేవంత్ రెడ్డి అన్నారు. బిల్లుకు మొదటి నుండి కర్త, కర్మ క్రియ, ప్రధాన భూమిక పోషించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, క్యాబినెట్ మంత్రులందరికి ప్రత్యేకంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ మాదిగ సమాజం, కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి, మహంకాళి దేవాలయ చైర్మన్ నాచారం గుంటుక కృష్ణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, టీపీసీసీ ఎస్ సి సెల్ కోర్డినేటర్ ఎహె ఆర్ మోహన్, వసునూరి ప్రకాష్ రెడ్డి, ఎస్ సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, మహిళా అధ్యకురాలు అమరేశ్వరి, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, గన్నరం విజయ్ కుమార్, బండారం శ్రీకాంత్ గౌడ్, ఎం రాజేష్, తుమ్మల దేవి రెడ్డి, అన్వార్ పాషా, సల్ల ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ కనిగిరి వెంకటేశ్వర స్వామి వారి రథోత్సవ వేడుకలో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ స్వరూప్ నగర్ లో శ్రీ శ్రీ శ్రీ కణిగిరి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం రోజు రథోత్సవ వేడుక సాయంత్రం అంగ రంగ వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. స్వామి వారి రథోత్సవ వేడుకకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం పరమేశ్వర్ రెడ్డి భక్తులందరికీ అభివాదం చేస్తూ.. భక్తులతో కలిసి నడుస్తూ స్వామి వారి రథోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త శ్రీనివాస్ శర్మ, ప్రధాన అర్చకులు వెంకట చారి, శ్రీనివాస్ చారి, మోదుగు శేఖర్ రెడ్డి, మోదుగు మోహన్ రెడ్డి, చారి, మధుకర్ రెడ్డి పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పసునూరి శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్ ప్రభు, బీమా నాయక్, నర్సయ్య, సల్ల ప్రభాకర్ గౌడ్, కే వెంకటేష్, రాకేష్, విప్లవ్ రెడ్డి, యది రెడ్డి, అంజయ్య గౌడ్, సంతోష్, ప్రభాకర్, మల్లేష్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నా స్థలంపై కన్ను వేసిన ప్రభాకర్‌పై చర్యలు తీసుకోవాలి

**కోలన్ వెంకటేష్**

**నా ఇంటి ముందు స్థలం ఆక్రమించి, నా గేటుకు తాళం వేసి - నా పైన దౌర్జన్యం చేస్తున్న ప్రభాకర్.**

**మధుర నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కొలను వెంకటేష్**



జూబ్లీహిల్స్. ఫిబ్రవరి 6 (వాయిస్ టుడే ): యూసుఫ్ గూడ బస్తీ నుండి, శ్రీనగర్ కాలనీ వెళ్లే ప్రధాన రోడ్డు ప్రక్కన గత 26 సంవత్సరాలుగా కాంపౌండ్ వాల్ నిర్మించుకొని, గేట్లు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న ఇంటి యజమాని వద్ద, చట్ట ప్రకారం 190 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి 11 లక్షల 50వేల స్టాంప్ డ్యూటీ, మరియు 9 లక్షల 50 వేల జిఎస్టి చెల్లించి, స్థల యజమాని నుండి కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోవడం జరిగిందన్నారు.. అదే స్థలాన్ని జిహెచ్ఎంసి అధికారులు కూడా పరిశీలించి గ్రౌండ్ ప్లస్ రెండు అంతస్తులకు నిర్మాణానికి అనుమతి ఇచ్చారు .అయితే నా స్థలము ముందు అక్రమంగా అదే బస్తీలో నివసించే ప్రభాకర్ అనే వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి చికెన్ సెంటర్ నడుపుకుంటున్నాడు .నా ఇంటి నుండి బయటకు వెళ్లే గేటు ముందు స్థలం ఆక్రమించి గేటు నుండి బయటకు రానీయకుండా గేటుకు తాళం వేసి నాపైనే దౌర్జన్యం చేస్తున్నాడు .ఈ విధంగా దౌర్జన్యం చేయవద్దని ప్రభాకర్ కుటుంబ సభ్యులతో మాట్లాడటం జరిగింది. అయినా కూడా నేను ఎవరి మాట వినను, ఏం చేస్తావో చేసుకో అని చెప్పి నా ఇంటి కాంపౌండ్ వాల్ గేట్ కు తాళం వేస్తున్నాడు. నన్ను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్న ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని మధుర నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తున్నట్టు గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి అన్ని విషయాలు తెలపడం జరిగింది. ఖైరతాబాద్ ఎమ్మార్వో, సర్కిల్ 19 జిహెచ్ఎంసి అధికారులు వెంటనే నా ఇంటి స్థలాన్ని పరిశీలించి, ప్రభుత్వ స్థలంలో దౌర్జన్యంగా చికెన్ సెంటర్ నడుపుతున్న ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని , అదేవిధంగా ప్రధాన రోడ్డు స్థలాన్ని ఆక్రమించి చికెన్ సెంటర్ నడుపుతున్న ప్రభాకర్

## బీసీ కులగణన చారిత్రాత్మకం

**మాటల్లో కాదు చేతల్లో చూపిన నాయకుడు రేవంత్ రెడ్డి.**

**తెలంగాణలో పెరగనున్న బీసీల రాజకీయ అవకాశాలు..**

**బీసీ లోకమంతా కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డి కి రుణపడి ఉంటాం..**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ధన్యవాదాలు తెలిపిన నీలం మధు ముదిరాజ్..**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : దేశంలో ఎక్కడ లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగణన చారిత్రాత్మకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో నీలం మధు సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందించి తెలంగాణలోని బీసీల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ దశాబ్దాలుగా బీసీలలో రాజకీయ చైతన్యం ఉన్నా రాజకీయ ప్రాతినిధ్యం అవకాశం లేక చాలామంది బీసీలు నాయకులుగా ఎదగలేకపోయారని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బృహత్ సంకల్పంతో కులగణన ని చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ప్రజలకు సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్న దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రానున్న రోజుల్లో బీసీ బిడ్డలంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీలమంతా రుణపడి ఉంటామన్నారు.



## ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిని వెంటనే నిర్మించాలి

**జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 6(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీ 5వ పేస్ లో ప్రభుత్వం ఆసుపత్రికై కేటాయించిన 1.72 ఎకరాల స్థలంలో వెంటనే వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన శ్రేణులతో కలిసి ఆసుపత్రికై కేటాయించిన స్థలం వద్ద గురువారం ప్లకార్డ్స్ పట్టుకుని నిరసన తెలియజేస్తూ ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి నివసిస్తున్న సుమారు 4,5 లక్షల జనాభాకు వ్యాధుల బారిన పడితే ఆదుకోవడానికి ఆసియాలోనే పెద్ద కాలనీగా గొప్పగా చెప్పుకునే కెపిహెచ్బి కాలనీలో ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడం బాధాకరమని అన్నారు. పేద మరియు మధ్య తరగతి ప్రజలకు రోగాలు వస్తే ప్రభుత్వ ఆసుపత్రి లేనందున ప్రవేట్ ఆసుపత్రి చికిత్సకై వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రధానంగా కూకట్ పల్లి నియోజకవర్గం లో భవన నిర్మాణ కార్మికులు, వాచ్మెన్ లు, చిరు వ్యాపారస్తులు, చిన్న చిన్న ప్రైవేటు సంస్థలలో పనిచేసుకునేవారు, రిక్షా కార్మికులు, జీహెచ్ఎంసి కార్మికులు, ఇండ్లలో పని చేసుకునేవారు ఉన్నారని, వారిని ఆరోగ్యపరంగా ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యతని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 లో శిలాఫలకంతో శంకుస్థాపన చేసి 9 నెలలలో ఆసుపత్రిని నిర్మిస్తామని స్థానిక ఎమ్మెల్యే మరియు మంత్రి హరీష్ రావు ప్రజలను మభ్యపరిచారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్య ధోరణి చేస్తున్నారని, ఈ ఆసుపత్రి స్థలం కబ్జాకు గురి అవుతుందని అన్నారు. పేదలకు కేటాయించిన ఆసుపత్రి స్థలాన్ని కబ్జా చేసినా, ప్రభుత్వం అమ్ముకుంటామన్నా జనసేన పార్టీ ఊరుకోదని, ప్రజల తరఫున తాము పోరాడుతామని, అవసరమైతే నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సమస్యను తాను జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్లు డివిజన్, ప్రెసిడెంట్లు జనసేన పార్టీ నాయకులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వాడలో మత్స్యకారుల్ని ప్రత్యేకంగా పరిగణించండి

**ప్రతి ఒక్కరికీ సొసైటీ సభ్యత్వాలు కల్పించండి..**

**సొసైటీ సభ్యత్వాలు లేక పథకాల లబ్ధి కోల్పోతున్న మత్స్యకారులు.**

**పాశమైలారం పరిశ్రమల కాలుష్యం వల్ల ఇస్నాపూర్ చెరువులు విషపూరితంగా మారి మత్స్యకారులకు జీవనోపాధి సమస్య..**

**మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లిన నీలం మధు ముదిరాజ్..**

**సానుకూలంగా స్పందించి విచారణ జరిపి నివేదిక ఇవ్వవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చిన మంత్రి..**

**జిన్నారం మండలం కొడకంచి ఆదినారాయణ స్వామి జాతర మరియు ఇస్నాపూర్ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు రావాలని ఆహ్వానం..**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని ఇస్నాపూర్ గ్రామ మత్స్యకారులను ప్రత్యేకంగా పరిగణించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ కోరారు. గురువారం ఇస్నాపూర్ మత్స్యకార సోదరులతో కలిసి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ఎన్విరాన్మెంట్ శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ గారిని హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి మత్స్యకారుల సమస్య పై వినతి పత్రం అందించారు. అనంతరం ఈనెల 8వ తేదీన జిన్నారం మండలం కోడకంచి ఆదినారాయణ స్వామి జాతర మరియు ఈనెల 21వ తేదీన ఇస్నాపూర్ పెద్దమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పాశమైలారం పారిశ్రామిక వాడలో వెలువడుతున్న కాలుష్యం కారణంగా ఈ ప్రాంతంలో చెరువులు విషపూరితంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల నుంచి వస్తున్న వ్యర్థ జలాలు చెరువులో కలవడం వల్ల ఇప్పటికే ఈ ప్రాంతంలో చాలా చెరువులలో చేప పిల్లలు మృత్యువాత పడుతున్నాయన్నారు. ఏ ఏ పరిశ్రమల ద్వారా చెరువులకు నష్టం జరుగుతుందన్న విషయాన్ని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా విచారణ జరిపి నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని చెరువుల్లో కాలుష్యం వల్ల చేపల పెంపకానికి అనువుగా లేకపోవడంతో ఇక్కడ మత్స్యకార సభ్యులకు సొసైటీలో సభ్యత్వం కల్పించే విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన వాపోయారు. దీంతో ఇక్కడ మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలలో అర్హత సాధించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాశమైలారం పారిశ్రామికవాడలో నెలకొన్న ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇస్నాపూర్ మత్స్యకారులను ప్రత్యేకంగా గుర్తించి జిల్లా మత్స్యకార సహకార సంఘంలో సభ్యులుగా చేర్చుకోవాలని మరియు పరిశ్రమల నుంచి ప్రతి సంవత్సరం నష్ట పరిహారం ఇప్పించాలని ఆయన మంత్రిని కోరారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ సంబంధిత విజ్ఞప్తి పత్రంపై వెంటనే సంతకం చేసి పీసీబీ అధికారులకు విచారణ జరిపి నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశాలిచ్చారు, పారిశ్రామిక వాడలోనీ మత్స్యకారులకు న్యాయం జరిగే విధంగా శాశ్వత పరిష్కారం దిశగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం, గుమ్మడిదల మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, నర్సింగ్ రావు, ప్రతాప్ రెడ్డి, మాణిక్ రావు, నారబోయిన శ్రీనివాస్, వీర్నాల సత్యనారాయణ, సుంకర బోయిన మహేష్, కొడకంచి ఆలయ అర్చకులు, ఇస్నాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మన్నే రాఘవేందర్, ఉళ్ళ శంకర్, ప్యాట నర్సింలు, యాదగిరి, పెంటయ్య, గోపాల్, రాజు, సోములు, మనోహర్, దశరథ్, రవి తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 7 ఫిబ్రవరి 2025



## ఘనంగా కందాడి సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సప్పిడి భాస్కర్

కూకట్ పల్లి: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి జన్మదినం సందర్భంగా టీపీసీసీ లేబర్ సెల్ స్టేట్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సప్పిడి భాస్కర్, మరియు కూకట్ పల్లినియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎండీ నయీమ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వారు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుతున్నారు.

## ఉద్యమకారుల మహిళ శిక్షణ తరగతుల కరపత్ర ఆవిష్కరణ

**ఉద్యమకారులను విస్మరించిన గత ప్రభుత్వం.**

**తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి**

సికింద్రాబాద్, జనవరి 06 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ఉద్యమకారుల



మహిళా వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ రచయితలు గోగు శ్యామల, జూపాక సుభద్ర నేతృతంలో పీర్జాదిగూడ లో జరగబోయే ఉద్యమకారుల మహిళ శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం చిక్కడపల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ.. సాధించిన తెలంగాణలో పదవులు అనుభవించి పోరాటం చేసిన ఉద్యమకారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఉద్యమకారులకు అండగా నిలబడాలని కోరారు. అంతేకాకుండా రాజ్యాంగం ప్రజాస్వామ్యం పై జరుగుతున్న దాడులు సనాతన ధర్మాలు మతోన్మాదాలు చేస్తున్న అసంబద్ధ ప్రచారాలను తిప్పికొడతామన్నారు. ప్రధాన కార్యదర్శి టి.ప్రఫుల్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు ఉద్యమకారుల భవిష్యత్ తీసుకబోయే కార్యక్రమాలు గత ప్రభుత్వం ఉద్యమకారులకు చేసిన మోసాల గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై శిక్షణ శిబిరాల్లో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా వేదిక రాష్ట్ర నాయకురాలు ఇందిరా, ధనలక్ష్మి, లావణ్య తో పాటు పాల్గొన్నారు.

## టీచర్ ఎమ్మెల్సీ వెంకట్ రాజయ్య ను గెలిపించాలి

**స్కూటో జాక్ సెక్రటరీ డాక్టర్ నాగుల వేణు యాదవ్**



సికింద్రాబాద్, ఫిబ్రవరి 06 (వాయిస్ టుడే ప్రతినిధి): నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రొఫెసర్ తాటికొండ వెంకట రాజయ్యకు విద్య వ్యవస్థ ఉపాధ్యాయుల సమస్యలపై సమగ్రమైన సుదీర్ఘమైన అవగాహన కలిగి ఉన్నారని స్కూల్స్ కాలేజెస్ యూనివర్సిటీస్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ (స్కూటో జాక్) సెక్రటరీ డాక్టర్ నాగుల వేణు యాదవ్ పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం విద్యా వ్యవస్థ మెరుగు పడటానికి ఎమ్మెల్సీగా వెంకట రాజయ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జాక్ కార్యాలయం నుండి నాగుల వేణు యాదవ్ గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. విద్య వ్యవస్థలు అంతర్జాతీయ ప్రమాణాలు కలిగి ఉండే విధంగా ఆ స్థాయి ఆలోచన విధానం వెంకట్ రాజయ్య కలిగి ఉన్నారని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా విద్యావ్యవస్థలో రావలసిన మార్పులు, విద్యా ప్రమాణాల పెరుగుదల గురించి నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారని చెప్పారు. విద్యా వ్యవస్థ సామాజిక సమస్యలు ఉద్యోగుల అంశాలపై అవగాహన కలిగిన వెంకట రాజయ్య చట్ట సభలోకి వెళితే విద్యావ్యవస్థ మరింత మెరుగుపడే అవకాశం ఉంటుందన్నారు. తన వ్యాసాలు పుస్తకాలతో వివిధ రూపాల్లో సమాజంలోని అనేక సమస్యల పైన పోరాటానికి నిలిచారని అలాంటి వ్యక్తిని చట్టసభల్లోకి పంపాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.

## పద్మారావు నగర్ కాలనీలో పార్కు, సిసి రోడ్ల శంకుస్థాపన

సికింద్రాబాద్, జనవరి 06 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ నియోజకవర్గం బన్సీలాల్ డివిజన్ లోని పద్మారావు నగర్ కాలనీలో రూ. 57.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న పార్క్, సి.సి రోడ్లకు గురువారం రోజు సనత్ నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి లు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడమే లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ హేమలత, జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ట్రాస్మా అసోసియేషన్ ముషీరాబాద్ మండల్ నూతన కమిటీ ఎన్నిక

**నాణ్యమైన విద్యను అందిస్తున్నాం**

**ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్**



సికింద్రాబాద్, ఫిబ్రవరి 06 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మెనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ముషీరాబాద్ -మండల్ నూతన కమిటీని గురువారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మండల సర్వసభ్య సమావేశం లో ఎన్నుకున్నారు. మండల్ అధ్యక్షునిగా అహ్మదుల్లా బక్తియారీ, ఉపాధ్యక్షుడు నీలం సంజీవ్, ప్రధాన కార్యదర్శి అంకం శ్రీకాంత్, కోశాధికారిగా టి.మురళీధార్ రావు తదితరలు నియమితులయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ఈవో శ్రవణ్ కుమార్, విశ్రాంత డిప్యూటీ ఈవో చిరంజీవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ డిప్యూటీ ఈవో శ్రావణ్ కుమార్, విశ్రాంత డీప్యూటీ ఈఓ చిరంజీవి లను ఘనంగా సన్మానించారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మెనేజ్మెంట్ అసోసియేషన్(ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. తమ అసోసియేషన్ కు 5వేల పాఠశాలల సభ్యత్వం ఉందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో తమ అసోసియేషన్ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. సంఘం ఆధ్వర్యంలో సుమారు 30వేల ఉపాధ్యాలు ట్రైనింగ్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ అక్షరాస్యతలో నెంబర్ వన్ గా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సుమారు 35 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని చెప్పారు. ఈ సమావేశంలో ముషీరాబాద్ మండలం డీప్యూటీ ఐఓఎస్-1 స్వరూప రాణి, డీప్యూటీ ఐఓఎస్-2 జయ లక్ష్మి, ట్రస్మా తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారుడు శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్, కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, నగర అధ్యక్షుడు ఉమా మహేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ సయ్యద్, కోశాధికారి రఘు మంచాల పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌పై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి 14 రోజుల రిమాండ్



సికింద్రాబాద్, ఫిబ్రవరి 06 (వాయిస్ టుడే ప్రతినిధి): ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ పై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి కోర్టు 14 రోజుల రిమాండ్ తరలించిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే బుధవారం రోజు తార్నాక చౌరస్తాలో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ తో పృథ్వీరాజ్ అనే వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించి, విధులకు ఆటంకం కలిగించినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అట్టి వ్యక్తిని నాంపల్లి కోర్టుకి తరలించగా కోర్టు న్యాయమూర్తి అట్టి వ్యక్తికి 14 రోజులు రిమాండ్ తరలించారు.

## హైదరాబాద్, నాంపల్లి లలిత కళతోరణంలో ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్




పాఠశాల 30వ వార్షిక దినోత్సవ పవేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ స్వర్ణలత మాట్లాడుతూ ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్ పాఠశాల 30 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు నాకు ఎంతో గర్వంగా, చాలా ఆనందంగా ఉందన్నారు. గత 30 ఏళ్లుగా దాదాపు 3000 పైగా చిన్నారుల్ని మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే ఒక లక్ష్యంగా వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిందన్నారు. ఈ మహా వృక్షపు కొమ్మలు ఎందరో పిల్లలకి నీడ నిచ్చాయని, టీచర్లు వారితో పాటు SUPPORT STAFF ఈ వృక్షానికి చెట్టు వేర్లు (roots) అని . వాళ్ల కృషి, ప్రేమ, శ్రమ వల్లే పిల్లలు, ఉపాధ్యాయులు ఒక కుటుంబంలా మెదలుతూ ఈరోజు ఈ స్థాయికి తీసుకు రాగలిగారాని పేర్కొన్నారు. ఈ ప్రయాణంలో నాతో ఉండి, తోడుగా నిలిచిన Teachers, staff, పిల్లలు, తల్లిదండ్రులకు చైర్మన్ పులిగారి గోవర్ధన్ రెడ్డి ప్రిన్సిపాల్ స్వర్ణలత హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## డిప్యూటీ జైలర్‌కు మాతృ వియోగం



వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 06 : నగరంలోని రంగశాయిపేటకు చెందిన వరంగల్ సెంట్రల్ జైలు డిప్యూటీ జైలర్ శెంకేసి వెంకటేశ్వర్లు, ఎన్పీడీసీఎల్ వరంగల్ డీఈ శెంకేసి మల్లికార్జున్ ల తల్లి కమలమ్మ(82) గురువారం కన్నుమూశారు. కొంతకాలంగా ఆమె అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఆమె భౌతిక కాయానికి గురువారం సెంట్రల్ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్లు వెంకటేశ్వర స్వామి, గీత, ఎన్పీడీసీఎల్ ఇంజనీర్లు, 42,వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేడల జనార్ధన్, మండలపరశురాములు, పలువురు స్థానిక ప్రముఖులు నివాళులర్పించారు. అంత్యక్రియలు శుక్రవారం రంగశాయిపేటలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా, రంగశాయిపేటలో మూడు రోజుల వ్యవధిలోనే అనారోగ్య కారణాలతో ఐదుగురు మృతి చెందడంతో వారి కుటుంబలలో విషాదం నెలకొంది.



## మహాత్మా జ్యోతి బాపులే బీసీ గురుకుల బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 6: పాల్వంచ మహాత్మ జ్యోతి బాపులే బీసీ బాలికల గురుకుల విద్యాలయం ను గురువారం రాత్రి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం ఆమె తరగతి గదులకు ప్రవేశించి స్టడీ అవర్ లో విద్యార్థులు చదువుతున్న తీరును పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఉపయోగించుకునే టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే పరిశుభ్రమైన తాగునీటిని, నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ఇందిరా విద్యాలయ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## టీ ఎస్ జె యు ఆధ్వర్యంలో డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 06 : తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం చేపట్టబోతున్న 2కే రన్ ప్రచార కార్యక్రమ పోస్టర్ ను గురువారం ఏసిపిలు నందిరాం నాయక్, తిరుపతి, వరంగల్ ఎమ్మార్వో ఇక్బాల్, సిఐలు రమేష్ , రాజ్ గోపాల్, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకి వారు తమ అభినందనలు తెలియజేశారు. ఇట్టి 2కే రన్ విద్యార్థిని విద్యార్థులు,అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు స్టేట్ జనరల్ సెక్రటరీ తోకల అనిల్ కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, బత్తుల సత్యం,నాగపురి నాగరాజు, ఈద శ్రీనాథ్, కార్యవర్గ సభ్యులు నాగపూరి అవినాష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం

**వ్యయసాయ కార్మిక సంఘం**

**జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్**

భద్రాచలం, ఫిబ్రవరి 06 ( వాయిస్ టు డే) : కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాల కు తీవ్ర అన్యాయం జరిగిందని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ కు ప్రత్యామ్నాయం గా వామపక్షాలు చేసిన ప్రతిపాదనలు మాత్రమే ప్రజలకు ఉపయోగ పడతాయనీ ఆయన అన్నారు. మోదీ ప్రభుత్వం కంటే ముందు 30 వేల కోట్లు ఆస్తులు ఉన్న అదానీ ఇప్పుడు 12 లక్షల కోట్లు కు ఎలా సంపాదించారు? అని ప్రశ్నించారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే విధంగా కేంద్ర బడ్జెట్ లేదని విమర్శించారు. గ్రామాల్లో భూమి పై ఆధారపడే వారికి హక్కు లు ఇవ్వకుండా కొనుగోలు శక్తి ఎలా పెరుగుతుందని అన్నారు. భూ పంపిణీ, కౌలుదార్లకు హక్కులు ఇవ్వకపోతే కొనుగోలు ఉండదని ఆయన తెలిపారు. రక్షిత మంచినీటి పథకం కు 47 వేల కోట్లు తగ్గించినట్లు తెలిపారు. రు. ఉపాధి హామీ పథకం కు కనీసం 2.5 లక్షల కోట్లు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. విద్యా, ఆరోగ్యం, పింఛను నిధులు లేవని అన్నారు. తెలుగు రాష్ట్రాలకు బడ్జెట్ లో తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన వివరించారు. కేంద్రానికి నిధులు ఇచ్చే రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నట్లు తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు గత బడ్జెట్ లో 8 వేల కోట్లు ఇచ్చి ఇప్పుడు 5 వేల కోట్లు కు తగ్గించారని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 50 వేల కోట్లు అంచనా అయితే, 30 వేల కోట్ల కు బడ్జెట్ లో కుదించారని ఆయన పేర్కొన్నారు. ఆదివాసులు, ఇతర పేదలకు మోదీ ప్రభుత్వం అన్యాయం చేసిందని అన్నారు. తెలంగాణ లో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించలేదని విమర్శించారు. బడ్జెట్ కేటాయింపు ల్లో మార్పు రావాలి అంటే వామపక్ష ఉద్యమంలో పాల్గొనాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఫిబ్రవరి 14 నుండి 20 వరకు వామపక్షాల ఆధ్వర్యం లో దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమంలో , వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బి. వెంకట్ కోరారు.



# ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వండి

**ఎమ్మెల్సీ బి ఆర్ ఎస్, కాంగ్రెస్‌లకు అవకాశం ఇచ్చారు**

**నామినేషన్ వేసిన బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య**

**ఉద్యోగ , ఉపాధ్యాయల వ్యతిరేక ప్రభుత్వాలుగా**

**బి ఆర్ ఎస్, కాంగ్రెస్ లు**

**జీతాలు తప్ప ఏ సౌకర్యాలు పొందలేని స్థితిలో ఉద్యోగ ఉపాధ్యా యులు**





కరీంనగర్, జనవరి 06 (వాయిస్ టుడే): కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య మాట్లాడుతూ గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రెండు ఎకరాల ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కేవలం జీతాలు పొందుతున్నారే తప్ప ఏ సౌకర్యాలు పొందడం లేదన్నారు.ముఖ్యంగా ఉద్యోగ విరమణ చెందుతున్న ఉపాధ్యాయులకు పెన్షన్, గ్రాట్యూటీ, జిపిఎఫ్, సరెండర్ లీవ్ డబ్బులు, పిఆర్ సి ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. బి ఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఏనాడు కూడా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల కోసం కొట్లాడింది లేదు,శాసనమండలిలో మాట్లాడింది లేదన్నారు. ఆ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందున జరగబోయే ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుకను అవుతానన్నారు.అనంతరం కరీంనగర్లోని ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కరీంనగర్ బిజెపి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, శాంతి కుమార్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిలు మాట్లాడారు. జరగబోయే ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యక్రమాల పై తగిన సూచనలు చేస్తూ, దిశానిర్దేశం చేశారు. నామినేషన్ కార్యక్రమంలో మాజీ టీచర్స్ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంత రావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, నిజామా బాద్ జిల్లా మాజీ అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాంపల్లి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి, దండు కొమరయ్య పాల్గొన్నారు.

# బిజెపి మైనార్టీ మోర్చ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, బండి సంజయ్ చిత్రపటాలకు పాలభిషేకం



**దేశంలోని అన్ని వర్గాలకు మేలు చేసే బడ్జెట్**

**12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు వేతన జీవులకు గొప్ప వరం.**

**మైనారిటీ సంక్షేమం కోసం 3350 కోట్లు కేటాయించడం సంతోషకరం.**

**బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్.**

కరీంనగర్, జనవరి 06 (వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా శాఖ అధ్యక్షులు ఎండి. సమీపర్వేజ్ ఆధ్వర్యంలో కరీంనగర్ తెలంగాణ చౌక్ లో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మాట్లాడుతూకేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని, వికసి త్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు.రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు గొప్ప శుభవార్త లాంటిదని, ముఖ్యంగా వేతన జీవులకు గొప్ప వరం లాంటిదన్నారు. అలాగే క్యాన్సర్ వంటి ఇతర తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన 36 రకాల మందులను ప్రాథమిక కస్టం డ్యూటీనుంచిమినహాయించడంతోపాటు ఆరు లైఫ్ సేవింగ్ మెడిసిన్స్ పై కస్టం డ్యూటీ ని ఐదు శాతానికి తగ్గించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం అందుకు అవసరమైన మందులు చౌకగా ఉంటాయని మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటన చేయడం సంతోషకరమైన విషయమన్నారు. మొత్తం మీద మందుల జాబితాలో 36 రకాల ప్రాణాలు రక్షించే మందులు ఉండడం హెల్త్ సెక్టార్ ప్రజలకు ఊరటనిచ్చే విషయమన్నారు. బడ్జెట్లో రైతుల శ్రేయస్సు అభివృద్ధి కోసం ప్రయోజనం కలిగే కేటాయింపులు జరిగాయన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పు ధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం , పీఎం దన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటు లభించేలా ఉన్నాయన్నారు. మొత్తం మీద బడ్జెట్ కేటాయింపులు అన్ని వర్గాలను పేద మధ్యతరగతి ప్రజలను సంతృప్తిపరిచే విధంగా ఉన్నాయని, అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే, ముఖ్యంగా మైనారిటీ సంక్షేమం అభివృద్ధి కోసం 3350 కోట్లు కేటాయించడం సంతోషకరమని, చారిత్రకమైన బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ , ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బలబ్బీర్ సింగ్, పార్లమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజుద్దీన్, మొహమ్మద్ సిద్దిక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సైజాద్, మొహమ్మద్ సమీ, సాబీర్, ఫసి, సైద్, బిజెపి రూరల్ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్రోజ్, రవీందర్ పాల్ సింగ్, రాజ్ పాల్ సింగ్, ఇందర్ జిత్ సింగ్ పాల్గొన్నారు.

# ఊరి అవతల ఉన్న దళితులను ఊరి మధ్యలోకి తీసుకువచ్చి సగర్వంగా బ్రతికేలా చేసింది కాంగ్రెస్ పార్టీ

**1994 నుంచి మాదిగల వర్గీకరణ కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ అన్నకు కృతజ్ఞతలు**

**ఎంఎల్ఏ కవ్వంపల్లి సత్యనారాయణ**




కరీంనగర్, జనవరి 06 (వాయిస్ టుడే): ఎస్సీ వర్గీకరణ చేపట్టి ఆమోదించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సబ్ కమిటీలో సభ్యులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, మంత్రివర్గ సభ్యులకుమానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ యావత్ దళిత జాతి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు కాంగ్రెస్ ప్రజా పాలన ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా/ నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నగరంలో అంబేద్కర్ చౌరస్తా నుండి జగ్జీవన్ రామ్ చౌరస్తా వరకు కృతజ్ఞత ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్. ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం, జిల్లా నగర కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి అరుణ్, లింగంపల్లి బాబుతో కలిసి డప్పు వాయిద్యాలతో ర్యాలీగా వచ్చి ఇద్దరు దేవుళ్ళు అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 30 ఏళ్ల వర్గీకరణ పోరాటానికి తీరదించుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానానికి అన్ని వర్గాలు మద్దతు తెలిపిన కాబట్టి వర్గీకరణ చేసినందుకు కృతజ్ఞతగా మేము విజయోత్సవ ర్యాలీ చేయడం జరిగింది. ఎన్నో రోజులుగా పోరాటాలు చేసి పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. వర్గీకరణ వల్ల ఎవరి వాటా ఎంతో అని చేవెళ్ల ఎన్నికల మేనిఫెస్టోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున కర్గే వాగ్దానం ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చారు. వారికి మా ధన్యవాదాలు తెలుపుతున్నాము అన్నారు. మందకృష్ణ మాదిగ కాషాయం పార్టీ వైపు నడుస్తునాడని మాలో భయాందోళనలు ఉండే కానీ, దీనికి ముందే తెరదించుతూ వర్గీకరణ చేయడం జరిగిందని, కొద్దిమంది రిజర్వేషన్ 11 శాతం పెంచితే బాగుండేది అంటున్నారు మళ్లీ 2026 సంవత్సరంలో జనాభా లెక్కల ప్రకారం మా పార్టీ మా దైవమైన రేవంత్ రెడ్డి మళ్ళీ రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ నాయక్, కల్వల రామచందర్, సముద్రాల అజయ్, జీడి రమేష్, పోతారపు సురేందర్, దీకొండ శేఖర్ ,హస్తపురం రమేష్, మారంపల్లి లక్ష్మీనారాయణ, గాలి అనిల్ కుమార్, హస్త పురం తిరుమల ,కాంపల్లి కీర్తి కుమార్, అహమ్మద్ అలీ, గజ్జల ఆనంద్, కుర్ర పోచయ్య, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ,పులి ఆంజనేయులు గౌడ్ ,విక్టర్, రాచకొండ ప్రభాకర్, సలీముద్దీన్, మొరంపల్లి రమణారెడ్డి, సిరిపురం నాగప్రసాద్ , షబానా మహమ్మద్, హనీఫ్, జ్యోతి రెడ్డి, పెద్దిగారి తిరుపతి, బోనాల మురళి, విక్రమ్, పాల్గొన్నారు.




## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ట్రస్మ తరుపున యాదగిరి శేఖర్ రావు నామినేషన్

కరీంనగర్, జనవరి 06 (వాయిస్ టుడే): ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రైవేట్ పాఠశాలల సంఘం (ట్రస్మా) బలపరుస్తున్న యాదగిరి శేఖర్ రావు తరుపున పచ్చునూరి సురేందర్, ఎర్రం రాజారెడ్డి, ముదిగంటి ముకుందా రెడ్డి, యాదగిరి సాయి కేతన్ రావు, విజయ్ లు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు బలపరుస్తున్న యాదగిరి శేఖర్ రావును ఖచ్చితంగా గెలుపించుకుంటామని అన్నారు. ప్రైవేటు పాఠశాలల మనుగడకు గత 15 సంవత్సరాలుగా ఎనలేని కృషి చేస్తున్న శేఖర్ రావును గెలిపించుకుని నిరుద్యోగుల మరియు బడ్జెట్ పాఠశాలల బలోపేతానికి కృషి చేసేలా తోడ్పడతాయని తెలిపారు.




## మహిళా కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

కరీంనగర్, జనవరి 06 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరాభవన్ లో జరిగిన మహిళ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.మహిళా మెంబర్ షిప్ ఆధారంగానే మండల టౌన్ అధ్యక్షులుగా నియమించడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం చేయాలని పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊటుకూరి నరేందర్ రెడ్డిని భారి మెజార్టీతో గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ముఖ్య మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## అంగరంఘ వైభవంగా వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

### పాల్గొన్న సుడా చైర్మన్

కరీంనగర్, జనవరి 06 (వాయిస్ టుడే): కరీంనగర్ మార్కెట్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో కల్పవృక్ష వాహన సేవలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బ్రహ్మోత్సవాల నిర్వహణకు తనవంతుగా అయిదు లక్షల రూపాయలను వ్యవస్థాపక వంశీయ ధర్మకర్తలు అయిన చకిలం శ్రీనివాస్,చకిలం గంగాధర్ లకు అందజేశారు.

## తెలంగాణలో సాగు ప్రోత్సాహకానికి కేంద్రం చేపడుతున్న చర్యలేంటి..?

**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**



ఖమ్మం, ఫిబ్రవరి 6 ( వాయిస్ టుడే ) తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలు అత్యధికంగా ఉన్నాయని.. ఇక్కడ సుస్థిర వ్యవసాయ ప్రోత్సాహకానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోంది..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. అగ్రిసూర్ నిధుల ద్వారా అగ్రి స్టార్టప్ లు, గ్రామీణ సంస్థల మద్దతుకు ఎలాంటి లక్ష్యాలు పెట్టుకున్నారని అడిగారు. దీనికి కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు.

అగ్రిసూర్ ఫండ్ ద్వారా కచ్చితంగా సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ అగ్రి ఫ్యూర్ వంటి సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, పశు పోషణ, మత్స్య పరిశ్రమ, వ్యవసాయ యాంత్రీకరణ కు అగ్రి స్టార్టప్ లు ఎంతో సహకరిస్తున్నాయని కేంద్ర మంత్రి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో.. సాగు ఆధారిత ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తున్నట్లు చెప్పారు. సహకార, రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా వ్యవసాయంలో అధునాతన పద్ధతులకు శ్రీకారం చుడుతున్నామన్నారు.వ్యవసాయ స్టార్టప్ లకు సంబంధించి.. దేశవ్యాప్తంగా ఒకే విధానం అవలంబిస్తున్నామని ఈ సందర్భంగా.కేంద్రమంత్రి వివరించారు.



## సీఎం కప్ ఫుట్ బాల్ పోటీ విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఫిబ్రవరి -06 ( వాయిస్ టుడే ): క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్ ను, కలెక్టరేట్ లో సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలలో విజేతలైన వివిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలో విజయం సాధించడం, ఖేలో ఇండియా స్థాయిలో అండర్ 13,15,17 గ్రూప్ లలో రన్నర్స్ గా నిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించేలా తీర్చిదిద్దిన టీమ్ కోచ్ మాధురీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జరిగే అనేక పోటిలలో సైతం రాణించి మంచి ఫలితాలు సాధించాలని, క్రీడాకారులకూ అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఆదర్శ కుమార్, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌కు ఉత్తము గార్డెనింగ్ అవార్డు

ఖమ్మం ఫిబ్రవరి 6 ( వాయిస్ టుడే) రాష్ట్ర ఉద్యాన శాఖ ఈ నెల 4న నిర్వహించిన గార్డెనింగ్ ఫెస్టివల్ లో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఉత్తమ గార్డెనింగ్ అవార్డ్ ను అందుకుంది. అట్టి అవార్డ్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా ఉద్యానవ అధికారి ఎం.వి. మధుసూదన్ కు గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో అందజేశారు. ఈ సందర్భంగా సెరికల్చర్ డిడి ముత్యాల రావు, ఉద్యాన సాంకేతిక అధికారిణి వి. అనితశ్రీ, ఉద్యాన అధికారిణి సి. అపర్ణ, సిబ్బంది హసీనా ఉన్నారు.



## అధికారులను కలిసిన ఆర్టిఏ డైరెక్టర్ జి. వెంకన్న

ఖమ్మం, ఫిబ్రవరి 6 ( వాయిస్ టుడే): ఖమ్మం జిల్లా రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ గా నియమితులైన తరువాత ప్రోటోకాల్ ప్రకారం తొలిసారి ఖమ్మం జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ , ఏసీ పి, లను వారి కార్యాలయం లో ఖమ్మం నగర అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సమస్యలపై వారితో చర్చించడం జరిగింది. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉంటున్న నాయి బ్రాహ్మణులకు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు



విషయంలో ఎటువంటి కండిషన్లు పెట్టకుండా మంజూరు చేయాలని. ఇతర నాయి బ్రాహ్మణ సమస్యలపై వారితో చర్చించడం జరిగింది. అందుకు వారు స్పందిస్తూ నాయి బ్రాహ్మణులు అన్ని విషయాలు ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ అధ్యక్షులు మాదారాపు హరినాథ్ ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ అధ్యక్ష కార్యదర్శులు వేముల చంద్రమౌళి , సింగారపు కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రాస మల్ల జానీ , యలమందల నరేష్, ఉపాధ్యక్షులు కేతవరపు, అశోక్ రామవరపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకు కేంద్రం చేపడుతున్న ప్రణాళికలేంటి..?

### లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం, ఫిబ్రవరి 6 ( వాయిస్ టుడే): తెలంగాణలోని గిరిజన ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీటిని పైపులైన్ల ద్వారా సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ప్రణాళికను అమలు చేస్తోందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి గురువారం లోక్ సభలో ప్రశ్నించారు. ప్రధానమంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ నిర్వహణ గురించి అడిగారు. దీనికి కేంద్ర జల్ శక్తి సహాయ మంత్రి వి.సోమన్న లిఖితపూర్వక సమాధానమిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం తెలంగాణలో 924 గిరిజన గ్రామాలు (40 శాతం ఎస్టీ గృహాలు ) ఉన్నాయని తెలిపారు. నీ టి సరఫరా మరియు సాంకేతిక అంశాలను రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలు, మిషన్ భగీరథ ఆధ్వర్యంలో పర్యవేక్షణ కొనసాగుతో%శీ%దని అన్నారు. 883 గ్రామాలు ఎ%శీ% వీఎస్, ఎస్వీఎస్ పథకాల కింద ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున కావలసిన సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా వివరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఖాన్



ఖమ్మం, ఫిబ్రవరి -06 (వాయిస్ టుడే ): సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎన్.సి.డి. విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద జిల్లా ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ విభాగం ఏర్పాటు చేసి రక్తపోటు, వృద్ధాప్య సేవలు, మానసిక సమస్యలు, కిడ్నీ, కాలేయ సమస్యలు, నోటి సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు.

ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన ఎన్.సి.డి. క్లినిక్ ద్వారా గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్), రొమ్ము, నోటి క్యాన్సర్, మధుమేహం, పక్షవాతం, గుండెపోటుకు ఎటువంటి చికిత్స తీసుకోవాలి, వ్యాధి గుర్తింపు వంటి అంశాలపై దృష్టి సారించి పని చేస్తుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ వార్డు, ఫిజియోథెరపీ, మందులు అందించే గది, క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డు, గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడ ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు పోషకాలతో కూడిన ఆహారం ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ ఆసుపత్రి మొత్తం తిరిగి భవనాలను పరిశీలించారు. కావాలసిన వసతి ఏర్పాట్లపై పార్కింగ్, టాయిలెట్స్ నిర్మాణాల కోసం అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. హాస్పిటల్ వద్ద ప్రధాన గెట్ ప్రక్కన పార్కింగ్ స్థలం, సఖి కేంద్రం ప్రక్కన విశాలమైన పార్కింగ్ తో ఇన్, అవుట్ గేట్లతో నిర్మాణాలకు అధికారులకు కలెక్టర్ మ్యాపింగ్ చూపెట్టారు. అనంతరం హస్పిటల్ ప్రాగంణంలో సఖి కేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. కోర్టు కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ రాంబాబు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు పాల్గొన్నారు.



## రాజ్యాధికారంతోనే యాదవులకు సమ న్యాయం

### ఐక్యంగా ఉందాం.. హక్కులను సాదిద్దాం: మేకల మల్లి బాబు

పాలేరు, ఫిబ్రవరి 6 (వాయిస్‌టుడే): రాష్ట్రంలో యాదవులకు సమన్యాయం సాధించాలంటే రాజ్యాధికారంతోనే సాధ్యమని, అది యాదవుల ఐక్యతతోనే సాధ్యమవుతుందని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ అధ్యక్షులు మేకల మళ్ళిబాబు యాదవ్ పేర్కొన్నారు. గురువారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో ఎస్సార్ ఫంక్షన్ హాలులో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో అయన మాట్లాడుతూ...ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రంలో 20 శాతంగా ఉన్న యాదవులు మూలయం సింగ్ యాదవ్, అఖిలేష్ యాదవ్, శరత్ యాదవ్ తదితరులు మిగిలిన ఎస్టీ, ఎస్సీ, బీసీ కులాలను కలుపుకొని పోయి రాజ్యాధికారం సాధించారని గుర్తు చేశారు. మన రాష్ట్రంలో కూడా 20 శాతం మంది జనాభాతో బీసీలో రెండవ స్థానంలో ఉన్నామని 56 శాతంగా ఉన్న బీసీలను, ఇంకా ఎస్టీ, ఎస్సీ సామజిక వర్గాలను కలుపుకొనిపోయి రాజ్యాధికారం సాధించాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయాలకు అతీతంగా అత్యధిక స్థానాలు సాధించాలని సూచించారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 293 జీవో ద్వారా ఫెడరేషన్ ఏర్పాటు చేశారని, మన సహకర సంఘాలను రద్దు చేయకుండా అనేక ఉద్యమాలు చేశామని గుర్తు చేశారు.ఇప్పుడు ఫెడరేషన్ కాదు కార్పొరేషన్ ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించాలని కోరారు.మన జనాభాకు తగిన విధంగా నామినేటెడ్ పదవులు సాధించాలని అన్నారు.పాలేరు నియోజకవర్గంతో మొదలైన ఈ సభలు జిల్లాలో అన్ని నియోజకవర్గంలో ఏర్పాటు చేసి జిల్లా స్థాయిలో లక్ష మందితో బారీ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం 45 వేల రూ.డీడీ లు కట్టించుకొని కొద్ది మందికే గొర్రెల పంపిణీ చేసిందని అన్నారు.ఇంకా డీడీ లు కట్టిన వారికీ గొర్రెలు వస్తాయని ఆశలేదని వాటిని వాపస్ తీసుకోవాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాసియించాలని కోరారు. అదే విధంగా వంద సంవత్సరాల చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ సంఘంలో కొద్ది మంది చీలిక తెచ్చి తెలంగాణ యాదవ సంఘం పేరుతో విచ్చిన్నం చేయాలనీ చూస్తున్నారని వారికీ తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ చీలిక మన ఐక్యతను దెబ్బతీస్తుందని గుర్తు చేశారు.మనమంతా ఒక్కటీగా ఉందామని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి చిత్తారి సింహాద్రియాదవ్ అధ్యక్షత వహించగా నాయకులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్,నాగ సీతారాములు యాదవ్, ఎర్రబోయిన వీరభద్రం యాదవ్, మల్లెబోయిన శ్రీను యాదవ్, కృష్ణ యాదవ్, వేల్పుల సుశీల యాదవ్, ఎం సైదులు యాదవ్, రమణ యాదవ్, నాగేశ్వర్ రావు యాదవ్, దాసరి వెంకన్న యాదవ్, పుచ్చకాయల సింహాద్రి యాదవ్, పుల్లారావు యాదవ్, కనకబండి విజయ లక్ష్మి యాదవ్,నాగ సీతారాములు యాదవ్, శీలం గురువయ్య యాదవ్, భారీ వీరభద్రం యాదవ్ పాల్గొన్నారు.

## మిర్చికి కనీస మద్దతు ధర చెల్లించాలి




పాలేరు, ఫిబ్రవరి 6 (వాయిస్ టుడే ): ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన మిర్చి రేటు రోజురోజుకు తగ్గుతున్నాయని రైతులు ఎంతో కష్టపడి పండించి అప్పులు తెచ్చి మిర్చి తీసుకొని మార్కెట్ కి వెళ్తే దళారుల దోపిడీ వలన రైతు జీవితం ఆగమ్య గోచరంగా మారుతుందని రైతుల కష్టాన్ని కార్పోరేట్ శక్తులు. మధ్య దళారీలు కొల్లగొడుతున్నారని అలాంటి రైతులను ఆదుకోవటానికి ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ఇప్పటికైనా రైతులు పండించిన మిర్చి క్వింటాలకు 25 వేల రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని. పత్తి క్వింటాలకు పదివేల రూపాయలు మద్దతు ఇవ్వాలని పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, అఖిలభారత యూనిటీ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.గురువారం పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం తెట్టెలపాడు గ్రామంలో మిర్చి కల్లాలను సందర్శించి వారి సాదకభాదలు తెలుసుకొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ...రైతు పరిస్థితి రోజుకో రోజుకు దిగజార్చే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తున్నాయని ఇప్పటికైనా రైతుల పక్షాన నిలబడి కింటపత్తికి 10. వేల రూపాయలు. కింటా మిర్చికి 25 వేల రూపాయలు మద్దతు ధర ఇచ్చేంతవరకు సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపంద) రైతుల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, గొడుగు విజయ్, పుసులూరి గిరిబాబు, తుపాకుల నాగేశ్వరరావు, దోరేపల్లి నాగయ్య, అంగడి నరేందర్, పుసులూరి వెంకటయ్య, తుపాకుల సైదులు,దేవరశెట్టి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపునకు గురైన ఇండ్లకు ఇంటి పన్నును రద్దు చేయాలి

### సిపిఎం నాయకుల డిమాండ్

ఖమ్మం, ఫిబ్రవరి 6 ( వాయిస్ టుడే): వరద ముంపునకు గురైన ఇండ్లకు ఇంటి పన్నును రద్దు చేయాలి అని సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మున్సిపల్ కమిషనర్ కు వరద ముంపునకు గురైన ఇండ్లకు ఇంటి పన్నును రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు మాట్లాడుతూ గత సంవత్సరం 2024 సెప్టెంబర్ లో కురిసిన భారీ వర్షాలకు మున్నేరు వరద ఉప్పొంగి ఖమ్మం నగరంలో చాలా ప్రాంతాలలో కవి రాజు నగర్, రామన్నపేట, దానవాయిగూడెం, సారధి నగర్, వెంకటేశ్వర నగర్, పద్మావతి నగర్ ,బొక్కల గడ్డ, కాలువొడ్డు, మోతీ నగర్ రంగనాయకుల గుట్ట, పంపింగ్వేల్ రోడ్డు , సుందరయ్య నగర్ ,పెద్దమ్మ తల్లి గుడి ఏరియా, ప్రకాష్ నగర్, దంసలాపురం, ఇట్టి ఏరియాలలో నీరు ఇండ్లలోకి చేరి ఇంటి చుట్టూ ఉన్న ప్రహరీ గోడలు కూలి ప్రహరీ గోడలు కూలిన తర్వాత ఇండ్ల లోపలికి నీరు చేరి ఇంటి లోపల ఉన్న సామాగ్రి మొత్తం మంచాలు ,సోఫాలు ఫ్రిజ్లు, కూలర్లు ,బట్టలు, బియ్యం, ద్విచక్ర వాహనాలు, సుమారు 100% ఇంటిలో ఉన్న సామాన్లు మొత్తం వర్షపు నీరుకి వర్షపు




నీరులో వచ్చిన బురద తోటి నిండిపోయి మొత్తం కూడా సామాగ్రి ఆగం అయిపోయినాయి. ఆ దెబ్బతో ప్రజలందరూ కూడా చాలా నష్టపోయారు సుమారు మూడు నాలుగు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగింది ఇండ్లు కూలిపోయినాయి. ఇండ్లు కూలిపోయిన వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని అలాగే ఇట్లాంటి ఇండ్లన్నీటికి ఇంటి పన్నును రద్దు చేయాలని. ఆస్తి నష్టపోయిన వారికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని కేవలం ప్రభుత్వం 16,500 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుందని ఆ 16,500 కూడా ఇంకా కొంతమందికి అందలేదని సెకండ్ లిస్టులో ఉన్న పేర్లు అందరికీ 16,500 వేయలేదని మున్సిపాలిటీ నుండి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కి రెండవ లిస్టు అందలేదని రెండో లిస్టులో పేర్లను వారందరికీ వెంటనే 16,500 వేయాలని వారు కమిషనర్ ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్య ను పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాసరావు, ఎస్ నవీన్ రెడ్డి, భూక్య శ్రీనివాసరావు, బత్తిని ఉపేందర్ ,పత్తిపాక నాగ సులోచన, 35వ డివిజన్ కార్పొరేటర్ ఖమ్మం డివిజన్ నాయకులు ఎల్లంపల్లి వెంకట్రావు, బజ్జూరి రమణారెడ్డి,షేక్ సైదులు, జే వెంకన్న బాబు, కూరపాటి శ్రీను, సిహెచ్ వీరభద్రం, షేక్ హిమామ్, యర్రా రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# మన తెలంగాణకు రావలసిన ఆదాయం మహారాష్ట్రకు తరలిపోతుంది

**ఎన్నీ దాడులు చేసినా అక్రమ దేశిదారు, గుడుంబా తయారీ, అరికట్టడంలో రూపాయిలో చారాణా వంతు కావటం లేదు**

**ఈ దేశి దారు ఎక్కడి నుంచి వస్తుంది**

ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ వాయిస్ టుడే : తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ఆసిఫాబాద్ జిల్లా లోని సిర్పూర్, కౌటాల, బెజ్జూర్, మండలాలు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉంటాయి. సిర్పూర్ నియోజకవర్గానికి మహారాష్ట్రకు అనేక రోడ్డు సౌకర్యాలు, ట్రైన్ సౌకర్యలు ఉన్నాయి, ఇలా రోడ్డు రవాణా ద్వారా మరియు ట్రైన్ ద్వారా అక్రమార్కులకు దేశీదారు ను తీసుకోని వచ్చి అమ్మి సొమ్ముచేసుకుంటున్నారు,కాగజనగర్ లో ఈ దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా నడుస్తున్నాయి, మన తెలంగాణకు రావలసిన ఆదాయం ఈ దేశిదారు వల్ల పక్క రాష్ట్రమైన మహారాష్ట్రకు మన ఆదాయం వెళ్ళి పోతుంది.

**అక్రమ దేశీదారును రాష్ట్ర పోలీసులు కూడా పట్టుకుంటున్న**
**ఆగడం లేదు ఈ దందా..**

ఎన్నీ దారుల, ఎన్నీఆలోచన లు చేసి ఈ దేశిదారు ను పట్టుకొని వచ్చిఅమ్మి సొమ్ము చేసుకుంటున్నారు అక్రమార్కులు, ప్రతి రోజు ఈ సిర్పూర్ నియోజకవర్గం లో కొన్ని లక్షలలో ఈ దేశి దారు అమ్ముడు పోతుంది. ప్రతి రోజు ఏదోమూలన పట్టు బడుతూనే వున్నది ఈ దేశిదారు. ఈ రోజు మహారాష్ట్రలోని గోడ్ పిప్పిరి నుంచి సిర్పూర్ మండలానికి ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న 240 దేశీ దారు మద్యం బాటిళ్లను సీఐ ముత్యం రమేశ్ ఆధ్వర్యంలో సిర్పూర్ టీ ఎస్ ఐ పట్టుకున్నారు. వీటి విలువ రూ. 13,500 ఉంటుందన్నారు. చందు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేశామని సిర్పూర్ టీ ఎస్ ఐ కమలాకర్ తెలిపారు. ఇక్కడి ఎక్సైజ్ అధికారులు చాలా వరకు దాడులు నిరవహిస్తున్న, పుట్టగొడుగుల వెలుస్తూనే వున్నాయి ఈ అక్రమ దేశి దారు దుకాణాలు, గుడుంబా తయారీ కేంద్రాలు.......

**అక్రమ మద్యం దేశిదారుపై ఎక్సైజ్ అధికారుల దాడులు..**

కాగజనగర్ పట్టణంలో అక్రమ మద్యం కలిగి ఉన్నారనే సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. సీఐ రవి వివరాల ప్రకారం. ఈ దాడులలో 45 ఆఫీసర్ ఛాయిస్, 76 డీకే విస్కీ సీసాలు, 31 రాయల్ స్టాగ్ సీసాలను స్వాధీనపరుచుకొని రత్నం శ్రీకాంత్, వోగ్గ దివాకర్, అన్నుమాన్ సింగ్ బైక్ పై 200 దేశిదారు తరలిస్తు పట్టుబడిన యేనం రాజులపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.





## పరామర్శ

పరకాల(వాయిస్ టుడే ): హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేగూరి విజయపాల్ రెడ్డి గారి తండ్రి వెంకట్ రెడ్డి గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి వారి వెంట పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికూడ మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బ్రెయిన్ సర్జరీ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అందజేత

**45వ సారి రక్తదానం చేసిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సంతోష్ రెడ్డి...**



కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 6: కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన శాంత కు నిమ్స్ వైద్యశాల హైదరాబాదులో బ్రెయిన్ ఆపరేషన్ నిమిత్తమే ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సంతోష్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి 45 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతిరోజు చాలామంది రక్తం కోసం సంప్రదించడం జరుగుతుందని వారందరికీ సకాలంలో రక్తాన్ని అందజేయాలంటే రక్తదాతలు ముందుకు రావాలని ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న సంతోష్ రెడ్డి కి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజే శారు వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానం చేయడానికి ముందుకు రావాలని,రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 కి నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ మార్యాదపూర్వకంగా సన్మానించిన శ్రీ సరస్వతీ విద్యామందిర్ హై స్కూల్ కామారెడ్డి యాజమాన్యం



కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 6: శ్రీ సరస్వతీ విద్యామందిర్ హై స్కూల్ కామారెడ్డి పాఠశాల నూతన భవన నిర్మాణానికి సహకరించిన మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి గడ్డం ఇందుప్రియ గారిని మర్యాదపూర్వకంగా సన్మానించిన శ్రీ సరస్వతీ విద్యామందిర్ హై స్కూల్ కామారెడ్డి యాజమాన్యం కమిటీ అధ్యక్షులు డాక్టర్ శ్యాంసుందర్ రావు గారు,సంచాలన సమితి అధ్యక్షులు శ్రీ బొడ్డు శంకర్ గారు, కార్యదర్శి శ్రీ ప్రతాప్ గౌడ్ గారు, నాగభూషణం. పాల్గొన్నారు.

## PHCలో అమ్మ ఒడి కార్యక్రమం



కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 6: మండల కేంద్రంలోని PHCలో గురువారం అమ్మ ఒడి కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారి డా. విజయ మహాలక్ష్మి తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు పేర్కొన్నారు.రక్త నమూనాలు సేకరించమన్నారు. గర్భిణులు ప్రతి నెల క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించి మందులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. సంగీత, సూపర్వైజర్ మంజూర్, సంతోష్, ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేంద్ర బ్యాడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాల మహా ధర్నా

**చంద్రశేఖర్ ప్రజాసంఘాల జిల్లా కన్వీనర్**

కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 6: ప్రజాసంఘాల ఐక్యవేదిక (సీఐటీయూ.రైతు సంఘము.వ్యకస )ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 తేదీన ఇంద్ర పార్క్ లో మహాధర్న జయప్రదం చేయాలని కేంద్ర బడ్జెట్ సవరించి మార్చిలో పెట్టబోతున్న తెలంగాణ బడ్జెట్ ను కార్మికులకు రైతులకు ప్రజలకు మున్సిపల్ గ్రామపంచాయతీ ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనంకార్మికులు ఐకేపీ. అసంఘటిక కార్మికులు ఇట్టి మహా ధర్నాకు అన్ని రకాల కార్మికులు ఇంద్రపార్క్ కు తారీలిరావాలి... మార్చిలో జరిగే బడ్జెట్లో అన్ని రకాల కార్మికులకు కనీస వేతన 26,000 ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సంక్షేమానికి బడ్జెట్ పెట్టాలని కే చంద్రశేఖర్ ప్రజాసంఘాల జిల్లా కన్వీనర్ డిమాండ్ చేశారు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పట్ల కక్షపూరితంగా వివరిస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాల పైన అఖిలపక్షంతో ఢిల్లీలో ధర్నాలు ద్వారా కేంద్రంపై ఒత్తిడి పెంచవచ్చు కానీ ఇవేమీ చేయకుండా తెలంగాణ నుండి బిజెపికి ఇద్దరు కేంద్ర మంత్రులు 8 మంది లోక్ సభ సభ్యులు ఉన్న రాష్ట్రం పట్ల బాధ్యతరహితంగా వ్యవహరిస్తున్నారు కాబట్టి కేంద్ర బిజెపి సర్కార్ను బోనులో నిలబెట్టి ప్రజ క్షేత్రంలో ఎండబెట్టడం ద్వారానే రాష్ట్రానికి నిధులు రాబట్టడం సాధ్యమవుతుంది అందుకు రాష్ట్రంలో అందరినీ కలుపుకోనీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో కూడా సంక్షేమ పథకాలను తగిన విధంగా కేటాయింపులు కేంద్ర ప్రభుత్వం ఉన్న ప్రవేశపెట్టిన కార్మి కార్మిక కర్షక ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నది కావున రేపు జరగబోయే నిరసనలో రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం అన్ని ప్రజా సంఘాలు తరలిరావాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక డిమాండ్ చేస్తున్నది రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతిరం వ్యాకాశ జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక సీఐటీయూ జిల్ల ఉపాధ్యక్షుడు కే రాజనర్సు %ంటఱ% జిల్ల అధ్యకులు ముధం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం

కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 6: బీసీ కుల గణన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పట్ల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో అభినందనీయమని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.





## జాతీయ నులి పురుగుల దినోత్సవం అవగాహన కార్యక్రమం

**మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్**

వాయిస్ టుడే తొర్రూర్ ఫిబ్రవరి 6: జాతీయ నులిపురుగుల దినోత్సవం 2025 సందర్భంగా తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో వైద్యాధికారి ప్రియాంక తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు పిల్లలకు నులిపురుగుల నిర్మూలన యొక్క ప్రాముఖ్యత గురించి వైద్య సిబ్బందికి ఆశ అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 10 న ఒకటి నుండి 19 సంవత్సరముల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రమే ఇవ్వనున్నట్లు ప్రకటించారు ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు మరియు జూనియర్ కళాశాలలు మరియు డిగ్రీ అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ జరుగుతుందని మాత్రలు వేసే బాధ్యత వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు. అంగన్వాడీ మరియు ఆశా కార్యకర్తలపై ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి 10న నులి పురుగుల నిర్మూలన మాత్రను తీసుకొని పిల్లలకు ఫిబ్రవరి 17 2025 మాప్ అప్ రౌండ్ సమయంలో రెండవ అవకాశం ఇవ్వబడుతుందని అన్నారు.ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయసు గల పిల్లలకు సగం మాత్రను చూర్ణం చేసి నీటిలో కలిపి వేయాలని రెండు నుంచి మూడు సంవత్సరాల వయసు గల పిల్లలకు ఒక పూర్తి మాత్రను చూర్ణం చేసి నీటితో కలిపి వేయాలని అన్నారు. మూడు నుంచి 19 సంవత్సరంల వయసుగల పిల్లలకు ఒక పూర్తి మాత్ర నమిలి మింగాలని అన్నారు. పిల్లల్లో నులి పురుగుల వల్ల రక్తహీనత పోషకాహార లోపం ఆకలి లేకపోవడం బలహీనత కడుపునొప్పి వికారం వాంతులు విరోచనాలు మరియు బరువు తగ్గడం జరుగుతాయని ఆల్బెండజోల్ తీసుకోవడం వల్ల ఈ పరిస్థితులను నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు. ఏఎన్ఎంలు. అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## సిద్ధార్థ మృతి కి కారకులైన బాలాజీ నర్సింగ్ హెూమ్ (సరస్వతి హాస్పిటల్) లైసెన్స్ రద్దు చేయాలి

**ఇంజక్షన్ వికటించి మృతి చెందిన బాలుడికి**
**బాలాజీ నర్సింగ్ హెూమ్ పూర్తి బాధ్యత వహించాలి**

**సిద్ధార్థ కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి**

**సిద్ధార్థ మరణం కి కారకులైన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి**

**పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్**

వాయిస్ టుడే తొర్రూర్ ఫిబ్రవరి 6: సిద్ధార్థ మృతికి కారకులైన బాలాజీ నర్సింగ్ హెూమ్, సరస్వతి హాస్పిటల్ లైసెన్లను రద్దు చేయాలని పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తొరుర్రు పట్టణ కేంద్రంలోని బాలాజీ నర్సింగ్ హెూమ్ (సరస్వతి హాస్పిటల్) లో ఇంజక్షన్ వికటించి తొమ్మిదవ తరగతి చదువుతున్న బాలుడు సిద్ధూకు ఎక్కువ డోసు ఇవ్వడంతో బాలుడు సిద్దు మరణించాడు. సిద్ధార్థ మరణానికి కారపులైన బాలాజీ నర్సింగ్ హెూమ్ సరస్వతి హాస్పిటల్ లైసెన్సు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని కంఠయపాలెం గ్రామానికి చెందిన దాసరోజు సిద్ధార్థ అదే గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. జ్వరంతో బాధపడుతున్న సిద్ధార్థ ని చికిత్స నిమిత్తం తల్లి పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హెూమ్ కీ తీసుకొని రావడంతో డాక్టర్లు పరిశీలించి పరీక్షలు నిర్వహించి ఎక్కడోస్ ఇంజక్షన్ ఇచ్చారు. దాంతో క్షణాలలో మృతి చెందినట్లు తెలిపారని డాక్టర్ ఎక్కువ డోసు ఇంజక్షన్ ఇవ్వడంతో బాలుడు శ్వాస ఆడక మృతి చెందినట్లు తెలిపారు. పెద్దలకు వేసే ఇంజక్షన్ డోసు ఎక్కువ ఇవ్వడంతో బాలుడు సిద్ధార్థ మృతి చెందారు. సిద్ధార్థ కి ఇంజక్షన్ ఇచ్చి వారి మృతికి కారకులైన హాస్పటల్ యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారి లైసెన్ ను తక్షణమే రద్దు చేయాలని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా సిద్ధార్థ కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో బాలాజీ నర్సింగ్ హెూమ్ సరస్వతి హాస్పటల్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దు, వినేష్, ప్రకాష్, కృష్ణ, ప్రమోద్, వంశీ, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

## అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగ స్వామి నీ కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్



వాయిస్ టుడే తొర్రూర్ ఫిబ్రవరి 6: విశాఖపట్నం జిల్లా ఆరుకు నియోజకవర్గ ఎమ్మెల్యే రేగాం మత్యలింగ స్వామి నీ ఈరోజు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ వారు మాట్లాడుతూ, ఆదివాసి గిరిజన బిడ్డలకు ఆపదలో నేస్తంగా అక్కలకు తమ్ముడు గా చెల్లెలకు అన్నగా తల్లిదండ్రులకు కొడుకుగా, స్నేహశీలి, మాటల్లో మంచితనం, వారితో కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ, నియోజకవర్గంలో పాడేరు, పాలకొండ పార్వతీపురం, అనంతగిరి, అరకు లోయ,రంపచోడవరం, వంటి మండలాలలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఒక జడ్పిటిసి స్థాయి నుంచి నేడు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే స్థాయి వరకు గెలిచి పార్టీ మాడకుండా నమ్మకంతో గెలిపించిన ప్రజలకు అన్నదండగా ఉండుకుంటూ సేవ చేస్తున్న స్వామి అన్నగారికి హ్యూమన్ రైట్స్ తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది వారు, నన్ను వరంగల్ జిల్లా వాసిని అనగానే గుర్తుపెట్టుకుని తెలంగాణలో ఇష్టం అయినా జిల్లా అని కొనియాడారు హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు ఆంధ్రప్రదేశ్. తెలంగాణా, తమిళనాడు,మేము చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది, ముఖ్యంగా మా సీతక్క గురించి ప్రస్తావన తేవడం జరిగింది,



## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌కు వినతి పత్రం సమర్పించిన బీసీ హక్కుల సాధన సమితి

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 6 : నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి నిర్మల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కామ్రేడ్ ఎస్ విలాస్ సిపిఐ జిల్లా కార్యదర్శి మరియు కామ్రేడ్ భూక్య రమేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎన్ శ్రీనివాసచారి బీసీ హక్కుల సంఘం నిర్మల్ శ్రీనివాస వర్మ కాల్వ నరసయ్య వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కామ్రేడ్ ఎస్ విలాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఈ దేశంలో ప్రజలందరికీ జాతి కుల వర్గ లింగ వివక్షత లేకుండా సమానత్వాన్ని సమాన అవకాశాలను కల్పిస్తామని హామీ ఇచ్చింది కేంద్రంలో రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న బీసీల జీవన ప్రమాణాలను పెరగకుండా ఎన్నటికీ అభివృద్ధి సాధ్యం కాదు అందుకని సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి జరగాలంటే అన్ని రంగాలలో సంపద అంతా వికేంద్రీకరణ జరగాలని అన్నారు ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ దేశ జన గణనలో కుల గణన జరపాలని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీలకు 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని రెండు లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని అన్నారు కామ్రేడ్ శ్రీనివాస చారి బీసీ సంఘం మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు బడ్జెట్లో నిధులు జనాభా ప్రాతిపదికన కేటాయించాలి ఉపాధి అభివృద్ధిపై ఖర్చు చేయాలి సబ్సిడీ రుణాలు వృత్తిదారులకు అందించాలి బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించాలని అమలు చేయాలి అన్ని జిల్లాల్లో బీసీ భవనాల నిర్మించాలని అన్నారు అడిషనల్ కలెక్టర్ కి బీసీ హక్కుల సాధన సమితి ద్వారా వినతి పత్రం అందజేశారు.



## డ్రోన్ సర్వేను ప్రారంభించిన ప్రత్యేక అధికారి

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి6: మొట్టమొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వ అందించే అమృత్ 2.0 క్రింద మెటుపల్లి పట్టణములో నూతన మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ద్వారా సర్వే ఆఫ్ ఇండియా డిపార్ట్ మెంట్ ద్వారా సర్వే నిర్వహించాలని అదేశించారు. వారి ఆదేశాల మేరకు పట్టణములో మున్సిపల్ ప్రత్యేక అధికారి అడిషనల్ కలెక్టర్ ఎల్ బి ఎస్ బి.గౌతమ్ రెడ్డి,ఈ సర్వే ను ప్రారంభించారు.మెటుపల్లి పట్టణములో 50 సర్వే పాయింట్ గుర్తించామని అని తెలియజేస్తూ ఇట్టి సర్వే కు పట్టణ ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ తీసుకున్నారు. ఈ కార్య క్రమములో మున్సిపల్ కమిషనర్ టి మోహన్,మేనేజర్ వెంకటలక్ష్మి,రాజేంద్రప్రసాద్ టీపీవో,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ముజీబ్ డ్రోన్ సర్వేయర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దోమకొండ మండలానికి ఎస్సై లేకపోవడం గమనార్హం

### ఖాళీగా ఉన్న దోమకొండ ఎస్సై పోస్ట్‌లో మరొక్క ఎస్సైని నియమించాలి




కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 6: కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని నెలరోజుల నుండి దోమకొండకు ఎస్సై లేకపోవడం. దోమకొండ ఎస్సైగా పనిచేసిన ఆంజనేయులు బదిలీపై భిక్కనూర్ వెళ్లడం జరిగింది. కానీ నెలరోజులు గడుస్తున్న కానీ దోమకొండకు మరో ఎస్సై లేకపోవడం ప్రజల్లో ఆందోళన చెందుతున్నారు పోలీసులకు ఫిర్యాదు చేద్దామని వెళితే దోమకొండ ఎస్సై గా ఎవరిని ఇంకా నియమించలేరని ప్రజల సమస్యలు పెండింగ్ లోనే ఉంటున్నాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు దోమకొండ ఎస్సై పోస్ట్ కాళీ ఉండడంతో దోమకొండ ఎస్సైగా కొత్త వ్యక్తులను బాధ్యతలు అప్పగించాలని వారు పేర్కొంటున్నారు. దొంగతనాలు మరియు ఇతర కారణాలవల్ల పోలీస్ స్టేషన్ కు వస్తే ఎస్సై లేకపోవడం ఇన్చార్జిగా ఏఎస్ఐ పోలీస్ స్టేషన్ బాధ్యతలు వారికి అప్పజెప్పార లేదా అనే సద్దిగ్ధంలో ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం



కోదాడ/నడిగూడెం,ఫిబ్రవరి 6 (వాయిస్ టుడే) : 30 ఏళ్ల సుదీర్ఘ వర్గీకరణ పోరాటానికి మద్దతు తెలిపి ఈరోజు మాదిగ సమాజానికి 9 శాతం రిజర్వేషన్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అదేవిధంగా సుదీర్ఘమైన ఈ పోరాటంలో భాగమైన మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో వర్గీకరణ జరిగినందుకు జరిపించి నందుకు మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కి అదేవిధంగా రేవంత్ రెడ్డి కి ప్రత్యేక, నడిగూడెం మాజీ జెడ్పిటిసి సభ్యురాలు, సాంఘిక సంక్షేమ స్థాయి సంఘాల చైర్ పర్సన్ భవనాల కవితా నాగరాజు కృతజ్ఞతలు, తెలియజేశారు. ఏదేమైనా మాదిగ జాతి మొత్తం ఉత్తం కుమార్ రెడ్డికి, కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి కి అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగ జాతి రుణపడి ఉంటుందని ఈ సందర్భంగా కవిత నాగరాజు తెలిపారు.

# కాంగ్రెస్ సభ్యత్వ నమోదు తెలంగాణలో ముందంజ



జగిత్యాల్.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి6: జగిత్యాల్ జిల్లాను సైతం ముందు వరుసలో నిలబెట్టాలి. మహిళా కాంగ్రెస్ కరీంనగర్, జగిత్యాల్ జిల్లా ఇంచార్జి సుగుణ. పార్టీ సభ్యత్వ నమోదులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో నిలిచిందని, అదే స్ఫూర్తితో జగిత్యాల్ జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలపాలని కరీంనగర్, జగిత్యాల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ సుగుణ అన్నారు. జగిత్యాల్ జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ జగిత్యాల్ విభాగం సభ్యత్వ నమోదు సమావేశం నిర్వహించారు.

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి జరిగిన సమావేశంను ఉద్దేశించి మాట్లాడుతూ..... మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్క లంబా,రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ఆదేశాల మేరకు గురువారం సమావేశం నిర్వహించగా, కరీంనగర్,జగిత్యాల్ జిల్లా ఇంచార్జి సుగుణ హాజరయ్యారన్నారు. గత సెప్టెంబర్ 15 నుండి మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం రోజు నుండి సభ్యత్వం నమోదు ప్రక్రియ ప్రారంభం అయిందన్నారు. సభ్యత్వం నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. మహిళ కాంగ్రెస్ లో జిల్లా విభాగంలో బాధ్యతలు నిర్వహిస్తున్న వారందరు సభ్యత్వం నమోదు చేయించాలని కోరారు. అనంతరం ఇంచార్జి సుగుణ మాట్లాడుతూ....... జగిత్యాల్ జిల్లాకు రావడం సంతోషంగా ఉందన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతం చెయ్యడానికి సెప్టెంబర్ 15 న మొదలైన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి మహిళా నాయకురాలు విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. సభ్యత్వం నమోదు ప్రక్రియలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని,జగిత్యాల్ జిల్లాను సైతం రాష్ట్రం లో ముందు నిలిపేలా ప్రతి ఒక్కరు తమ వంతు తోడ్పాటును అందించాలన్నారు. ఇప్పటివరకు సభ్యత్వం నమోదు చేయని మహిళా కాంగ్రెస్ సభ్యులు సభ్యత్వ నమోదు ప్రక్రియను మొదలు పెట్టాలని సూచించారు. రానున్న రోజుల్లో వచ్చే ఎన్నికలలో అవకాశం వస్తే ప్రతి మహిళా పోరాడాలని, విజయం సాధించాలని సూచించారు. మహిళా కాంగ్రెస్ జగిత్యాల్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి కి సహకరిస్తు, సభ్యత్వ నమోదును పెంచాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి గడప గడపకు తీసుకెళ్లి అర్థం అయ్యేలా వివరించాలని కోరారు.ఈ సమావేశంలో పిప్పరి అనిత, నాగలక్ష్మి,సోగ్రాభి,బింగి సుమ, మమత,విజయలక్ష్మి,కరుణశ్రీ, మంజుల,మ్యాదరి లక్ష్మి,లత, పద్మ,జయశ్రీ,రూప,హరిత రూబిన వివిధ హొదాలో ఉన్న మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..



## జనరల్ మేనేజర్ రవి ప్రసాద్ (మార్కెటింగ్)కి సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 6: గురువారం న కొత్తగూడెం జిఎం ఆఫీస్ కార్యాలయం నందు ఈ నెల అనగా ఫిబ్రవరి 28న పదవి విరమణ పొందుతున్న జిఎం (మార్కెటింగ్) డి రవి ప్రసాద్ ని పదవి విరమణ పొందుతున్న సందర్భంగా, ఘనంగా పుష్పగుచ్చంతో శాలువా లతో కొత్తగూడెం ఏరియా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అధికారులు జిఎం కార్యాలయంలోని అధికారులందరూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం జిఎం మాట్లాడుతూ డి రవి ప్రసాద్, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) కంపెనీకి నందు 1985 సంవత్సరంలో మైనింగ్ అధికారిగా అపాయింట్మెంట్ అయి వివిధ పదోన్నతులు పొందుతూ జి.ఎం. (మార్కెటింగ్) గా ఉద్యోగ విరమణ పొందుతున్నారని వారు కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు, ఎస్.ఓ.టు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత పద్మావతి ఖని ఏజెంట్ బి రవీందర్, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. రమేష్, డీజీఎం (ఐఈడి) ఎన్. యోహాను, డీజీఎం(పర్సనల్) బి.శివకేశవరావు, ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఎస్ ఓ ఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, ఇంచార్జ్ పర్చేస్ డిపార్ట్మెంట్ బి.మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, ఐటీ మేనేజర్ శేషశ్రీ, ఇంచార్జ్ ఆర్.సి.హెచ్. పి ఎస్.కే. కరిముల్లా, ఇంచార్జ్ మైన్స్ రెస్క్యూ స్టేషన్ అనంతరామయ్య, ఏరియా స్టేట్స్ ఆఫీసర్ బి.తౌర్య, మేనేజర్ జీకే ఓసి రామచంద్ర మురళి, అధికారులు మధుకర్, మధుసూదన్, వి.శ్రీనివాసరావు ఇతర అధికారులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చేవెళ్ల నియోజకవర్గానికి పది కోట్ల 40 లక్షల నిధులు మంజూరు

### చేవెళ్ళ శాసనసభ్యులు “కాలే యాదయ్య

చేవెళ్ల...ఫిబ్రవరి 6(వాయిస్ టుడే)చేవెళ్ల నియోజకవర్గం 5 మండలాలకు సీఆర్ఆర్ లోని ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి 10 కోట్ల 40 లక్షల నిధులు మంజూరు అయ్యాయని స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య తెలియజేసారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు కాలే యాదయ్య మాట్లాడుతూ... చేవెళ్ళ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధిలో భాగంగా పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి సీతక్క చొరవతో రూ.10 కోట్ల 40లక్షల సీఆర్ఆర్ (SCSP) నిధులు మంజూరయ్యాయి అని అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు హర్షం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ యస్ అభ్యర్ధులను గెలిపించండి: మాజీ ఎంఎల్ఏ రేగా



భద్రాచలం, ఫిబ్రవరి 06 (వాయిస్ టు డే ) రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ యస్ అభ్యర్ధులను గెలిపించాలని మాజీ ఎంఎల్ఏ, బిఆర్ ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కోరారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి నీ కెసిఆర్ గా భావించి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం దుమ్ముగూడెం మండల స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశం లో రేగా కాంతారావు మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ పాలన బాగుందా, గతం లోని కేసీఆర్ పాలన బాగుందా ఆలోచించి ఓటు వేయాల్సింది గా ఆయన పేర్కొన్నారు. అన్ని విధాలుగా పాలన లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి పంచాయతీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గ్రామ స్థాయి నుంచే మార్పు రావాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. గులాబీ జెండా మాత్రమే తెలంగాణ కు అండ గా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గులాబీ కార్యకర్తలు ఇప్పటి నుండే సైనికుల్లా పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలని రేగా కాంతారావు పిలుపు ఇచ్చారు. ఈ సమావేశం లో బి ఆర్ ఎస్ పార్టీ భద్రాచల నియోజకవర్గ నాయకులు రావుల పల్లి రామ్ ప్రసాద్, మానే రామకృష్ణ, ఆకోజు సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన రూరల్ మండలం అధ్యక్షులు నెత్తి కొప్పుల గోపరాజు యాదవ్

పాలేరు, ఫిబ్రవరి 6 (వాయిస్ టుడే) : అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం రూరల్ అధ్యక్షులుగా నెత్తి కొప్పుల గోపరాజు యాదవ్ ను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.పాలేరు నియోజకవర్గం కూసుమంచి ఎస్సార్ ఫంక్షన్ హాలులో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షులు గోపరాజు యాదవ్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన మేకల మల్లిబాబు యాదవ్ కు, చిలకల వెంకట నరసయ్య యాదవ్, చిత్తూరు సింహాద్రి యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు. మన సంఘానికి నా వంతు నేను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం యాదవ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఐలయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి



సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు. భద్రాచలం, ఫిబ్రవరి 06 (వాయిస్ టు డే ) : ఇటీవల మరణించిన సీపీఎం సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. కామ్రేడ్ కాసాని ఐలయ్య సంతాప సభ సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన గురువారం భద్రాచలం లో నిర్వహించారు. ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలు, కార్మికులు,ఉద్యోగులు రైతాంగం సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడే విధంగా బడ్జెట్ను రూపొందించారని ప్రజా ప్రయోజనాలను విస్మరించారని అన్నారు. ఈ బడ్జెట్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపించే మార్గం చూపలేదని అన్నారు. ఇది ఎన్నికల బడ్జెట్ లా ఉన్నదని ఎన్నికలు జరగబోయే ఢిల్లీ, బీహార్ రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించి తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నిధులు కేటాయించకుండా మోసగించారని అన్నారు. తెలంగాణ నుండి 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న నిధులు రాబట్ట లేకపోయారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు పెంచుతూ కేంద్రం ఆమోదించిందని ఇది ఈ ప్రాంతానికి తీవ్ర నష్టమని అన్నారు. భద్రాచలం కు బిజెపి తీవ్ర ద్రోహం చేస్తుందని దుయ్యబట్టారు. రానున్న కాలంలో అమర జీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి. నర్సారెడ్డి, కె . బ్రహ్మాచారి, నాయకులు బిబిజి తిలక్, వై వెంకట రామారావు డి. సీతా లక్ష్మి , యు. జ్యోతి, జీవనజ్యోతి, డి రాఘవయ్య, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్, సిహెచ్ మాధవరావు, ఎస్ డి ఫిరోజ్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025

**క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి**

**జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 6: జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ అయిన హేమచంద్రపురం నందు గల పెరేడ్ మైదానం క్రీడా మైదానం నందు ఈ రోజు జిల్లా పోలీసుల యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా పోలీస్ శాఖలోని విభాగాల వారీగా చేసిన అద్భుతమైన పెరేడ్ ను తిలకించారు.అనంతరం యానిమల్ స్పోర్ట్స్ మీట్ ఫ్లాగ్ ను ఎస్పీ ఆవిష్కరించారు.భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ ముఖ్య అతిథి అయిన ఎస్పీ ని స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించాలని విజ్ఞప్తి చేసిన తర్వాత ఎస్పీ జిల్లా యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించడం జరిగింది.అనంతరం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే పోలీస్ అధికారులు సిబ్బంది నిత్యం తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని అన్నారు.విధుల నిర్వహణలో భాగంగా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బందికి ఆటవిడుపు, మానసికొల్లాసం కొరకు ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడలలో ఆసక్తిగల పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.క్రికెట్,వాలీబాల్,చెస్,క్యారమ్స్,టగ్ ఆఫ్ వార్,కబడ్డీ,షటిల్ బాడ్మింటన్,అథ్లెటిక్స్,5 కిలోమీటర్ల పరుగు పందెం వంటి క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.గెలుపోటములు సహజమని క్రీడాకారులందరూ స్పోర్టింగ్ స్పిరిట్ తో ఆడాలని అన్నారు.పోలీసు అధికారులు సిబ్బంది తమ తమ శారీరక సామర్థ్యాన్ని పెంచుకోవడానికి మానసికోల్లాసానికి ఏర్పాటుచేసిన ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ స్పోర్ట్స్ మీట్ పేరెడ్ ఏర్పాట్లను అద్భుతంగా తయారుచేసిన అధికారులను అభినందించారు. అనంతరం ముందుగా హోంగార్డ్స్ టీమ్ పాల్వంచ సబ్ డివిజన్ మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్ ను టాస్ వేసి ఎస్పీ ప్రారంభించారు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ టీం ఇల్లందు సబ్ డివిజన్ టీమ్ ల మధ్య ఉత్కంటభరీతంగా జరిగిన క్రికెట్ మ్యాచ్ ను తిలకించారు.



## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని దీప్తి

**బాబు క్యాంప్ విద్యార్థిని దీప్తి వర్షితను అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 6: ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ( ఎల్టా ) తెలంగాణా ఎస్ సి ఈ ఆర్ టీ సంయుక్తంగా ఇటీవల భద్రాద్రి జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంగ్లీషు ఒలింపియాడ్ వక్తృత్వ పోటీలు నందు బాబు క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 9 వ తరగతి చదువుతున్న దీప్తి వర్శిత వక్తృత్వ పోటీలు నందు జిల్లా స్థాయి లో ప్రథమ స్థానం విజేత గా నిలిచింది. జనవరి 31న హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడ పాల్గొని ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ విద్యార్థినిని అభినందించారు. గురువారం హనుమాన్ బస్తీ లో ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనటానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ ను పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎల్టా సంఘము జిల్లా అద్యక్షుడు షేక్ దస్తగిరి కలిసారు. ఆంగ్ల భాష లో ప్రతిభ కనబరిచిన దీప్తి వర్షిత గురించి కలెక్టర్ కు వివరించారు.ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా అన్ని పోటీల్లో పాల్గొని మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సావిత్రి, రవికుమార్ విద్యార్థిని సంరక్షకుడు జాన్ విక్టర్, పాల్గొన్నారు.



## ఫుట్ పాత్ ఆక్రమించుకున్న వ్యాపారస్తులపై కొరడా ఝులిపించిన మున్సిపల్ అధికారులు

**నిబంధనలు అతిక్రమించి బోర్డులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు పురపాలక కమిషనర్**

వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 7 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారులలో రోడ్డుకు ఇరువైపులా నిబంధనలు అతిక్రమించి ఏర్పాటు చేసుకున్న బోర్డులను, చిరు వ్యాపారుల బండ్లను మున్సిపల్ అధికారులు తొలగించారు. ప్రధాన రహదారుల్లో ఇరువైపులా సర్కిల్ లైన్ వేసి సర్కిల్ లైన్ లోపలే దుకాణాల బోర్డులు, ఇతరాత్రా సామాగ్రి, వాహనాల పార్కింగ్ చేసుకోవాలని దుకాణాదారులకు, వీధి వ్యాపారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా నిబంధనలు అతిక్రమించి ఏర్పాటు చేసుకున్న బోర్డులు చిరు వ్యాపారాల సముదాయాలతో వాహనాల పార్కింగ్ వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ అన్నారు. యజమానులు ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారి దుకాణాల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు జరిమాణాలు విధించడం జరుగుతుందన్నారు. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా దుకాణ యజమానులు వ్యవహరించాలని, లేకుంటే వారిపై చట్టరిత్య చర్యలు తీసుకుంటామని హుస్నాబాద్ ఎస్సై మహేష్ హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా నిబంధన అతిక్రమిస్తే చట్టపైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహేష్ తెలిపారు అంతేకాకుండా షాపుల వారు ఎవరికి వారు పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని రోడ్లమీద వాహనాలు నిలపకూడదని ఈ సందర్భంగా ఎస్సై తెలియజేశారు.

## న్యాయవాదిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**న్యాయవ్యవస పై ప్రజలకు నమ్మకం కలిగించేలా ప్రభుత్వం వ్యవహరించాలి**



వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 7 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు వరంగల్ లో న్యాయవాదిపై దాడి చేసిన పోలీసుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టు ఎదుట న్యాయవాదులు నిరసన చేపట్టారు. గడిచిన కొన్ని రోజులుగా రాష్ట్రంలో న్యాయవాదులపై పోలీసులు తరచుగా దాడులకు పాల్పడుతున్నారని న్యాయవాదులు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడుతున్న పోలీసులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని తీసుకువచ్చి న్యాయవాదులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. న్యాయవాదుల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా విధులను బహిష్కరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు

## బాలానగర్ గురుకులలో విద్యార్థిని ఆత్మహత్య



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఫిబ్రవరి 6 (జడ్చర్ల): బాలానగర్ మండల కేంద్రంలో (పోలీస్ స్టేషన్ పక్కన) గల జనరల్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. హాస్టల్లో 10వ తరగతి చదువుతున్న కల్వకుర్తికి చెందిన ఆరాధ్య ఎందుకు ఉరి వేసుకుంది. అనే విషయం పూర్తిగా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది అనంతరం విద్యార్థిని షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆస్పత్రి వద్దకు చేరుకున్న బాలానగర్ ఎస్ఐ లెనిన్ వివరాలు సేకరిస్తున్నారు. ఆరాధ్య మృతదేహాన్ని షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని ఆరాధ్య అనుమానాస్పద మృతి వెనుక కారణాలు ఏమిటో తెలియటం లేదు ప్రస్తుతం విద్యార్థిని శవం మాత్రం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంది విద్యార్థి ఆత్మహత్య పై వివరాలు తెలియాల్సి ఉంది.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**భారత రాష్ట్ర సమితి నాయకులకు కార్యకర్తలకు**

**హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపు**

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 6, (వాయిస్ టుడే): త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. బీమదేవరపల్లి మండల కేంద్రం లో నీ ముల్కనూర్ వెంకటసాయి గార్డెన్ లో బీమదేవరపల్లి మండల పరిధి భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.. నాయకులు నిత్యం ప్రజల్లోనే ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, ప్రజలకు అండగా నిలవాలని అలాగే పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నాయకులంతా సమన్వయంతో పని చేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పని చేయాలని కోరారు, అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు ,రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్లీ బీ ఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అని సతీష్ కుమార్ అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన బిజెపి నాయకులు

ముస్తాబాద్/ రాజన్న సిరిసిల్ల/ వాయిస్ టుడే ప్రతినిధి/ మెంగని రాజు /ఫిబ్రవరి,06: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తహశీల్దార్ కార్యాలయం ముందు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు . ప్రజలకు అనేక హామీలు కురిపించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు 6 గ్యారంటీలను అమలు చేయడం లేదని ఈ సందర్భంగా బిజెపి నాయకులు పేర్కొన్నారు ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు సొల్ల క్రాంతి, బాధ నరేష్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, శ్రీనివాసరావు, వరి వెంకటేష్, జిల్లెల్ల మల్లేశం, చిగురు వెంకన్న, గుండవేని తిరుపతి, బాల్ రెడ్డి, కాసోడి రమేష్ , కాసారపు రవి, కట్కం మహేష్ కార్తీక్ రెడ్డి, కోల కృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

## రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం లో నిర్వహిస్తున్న సీఎల్పీ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,ఇతర ప్రభుత్వ విప్ లు,ఎమ్మెల్యే లు స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న సీఎల్పీ సమావేశంలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై చర్చించనున్నారు.

# గిరిజన పాఠశాలలో విద్యార్థుల కొట్లాట..

# సీసీ కెమెరాలు బంద్ చేసి మరి దౌర్జన్యం

**ప్రిన్సిపాల్ కు తెలిసే జరిగిందంటున్న విద్యార్థులు తల్లిదండ్రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది**

**ప్రాణాలు పోతే బాధ్యులు ఎవరు అని నిలదీస్తున్న తల్లిదండ్రులు**





వాయిస్ టుడే ప్రతినిధిఫిబ్రవరి 7 హుస్నాబాద్ ప్రతినిధి

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల పరిధిలోని జిల్లాల గడ్డ గ్రామంలో ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో గత రెండు రోజుల క్రితం అనగా 4వ తారీఖు రోజున మధ్యాహ్నం 1:00 సమయంలో ఏడవ తరగతి విద్యార్థులకు మరియు 12వ తరగతి విద్యార్థులకు విపరీతమైన గొడవ జరిగింది అదే సమయంలో ప్రిన్సిపాల్ స్కూల్లో ఉన్నా కూడా మాకేం పట్టనట్టుగా అసలేం జరగలేనట్టుగా వ్యవహరించాడు విద్యార్థులు చాలా బాధకున్నా కూడా ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కూడా ఎవరు కనీసం వారిని ఆపలేదు మందలించలేదు ఇదంతా జరుగుతున్న హాస్టల్లో ఏం జరగనట్టుగా ప్రిన్సిపాల్ తన పని తాను చూసుకొని ఇంటికి వెళ్లి మరుసటి రోజు ఈ విషయం బయటకు పొక్కడంతో సెలవులో వెళ్ళాడు అయితే పిల్లలకు విపరీతంగా దెబ్బలు తగలడంతో విషయం బయటకు రావడం వలన పిల్లల తల్లిదండ్రులు స్కూల్ వద్దకు వచ్చి గొడవ చేయడంతో విషయం బయట తెలిసి ప్రిన్సిపాల్ ను అడగడంతో నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడు అంతేకాకుండా తన సాయంత్రం వరకు స్కూల్లోనే ఉన్నానని చెప్పాడు అయితే పాఠశాలలో గత కొద్ది రోజులుగా స్కూల్లో అరాచకాలు వివిధ రకాలైన సమాచారం మాధ్యమాలను దాదాపు హాస్టల్లో 20 నుండి 30 ఫోన్లు ఉన్నట్టుగా సమాచారం పిల్లలు ఫోన్లు వాడుతున్న కూడా మరియు సిగరెట్ లాంటి పదార్థాలను వినియోగించినా కూడా ప్రిన్సిపల్ సిబ్బంది వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అంతేకాకుండా పిల్లలతో కలిసి వారు కూడా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు అయితే పిల్లలకు ఎలా గొడవ వచ్చిందని పిల్లలను ప్రశ్నించా గా పిల్లల మాట్లాడుతూ 12వ తరగతి పిల్లలు ఏడవ తరగతి పిల్లల రూములో ఫోన్లను ఉంచడం జరిగిందని అందులో నుండి ఒక ఫోను పోవడంతో 12వ తరగతి పిల్లలు రూమ్ లోకి వచ్చి టీచర్ రూమ్ లో ఉండగానే అతన్ని భయభ్రాంతులకు గురిచేసి బయటకు పంపించి మిగతా పిల్లలందరినీ రూమ్లో బంధించి విపరీతంగా కట్టలని తీసుకొచ్చి బెల్టులతో విపరీతంగా కొట్టారు వారు అరుస్తున్న కూడా తలుపులు వేసి కొట్టారు ఇదంతా మధ్యాహ్నం సమయంలో భోజన సమయంలో జరుగుతున్న కూడా ప్రిన్సిపల్ తమకు ఏం తెలియనట్టుగా వ్యవహరించడం జరిగింది అంతేకాకుండా 12వ తరగతి పిల్లలు సీసీ కెమెరాలు బంద్ చేసి సాక్షాదారాలు లేకుండా పిల్లలను నానా విధముగా భయభ్రాంతులకు గురి చేసుకుంటూ కొట్టడం జరిగింది. ఒకవేళ మీ తల్లిదండ్రులు చెప్తే మిమ్మల్ని ఇంకా కొడతామని బెదిరించడం జరిగింది. అయితే ఒక పిల్లవాడు బాధ భరించలేక తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం చెప్పడంతో విషయం బయటకు వచ్చింది ఈ విషయమై ప్రిన్సిపల్ను సంప్రదించగా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ మీరు ఎక్కడికైనా వెళ్లండి మీ పిల్లలు ఈ స్కూల్లో చదవాలి కదా అంటూ తల్లిదండ్రులను బెదిరించే సాగాడు ఇదంతా జరుగుతున్న కూడా అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్టుగా వివరిస్తున్నారు సంబంధిత ప్రిన్సిపల్ మరియు వార్డెన్ మరియు ఇతర సిబ్బందిపై చర్యలు తీసుకోలేదు ఎంఈఓ పాఠశాలను తనిఖీ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని మాత్రమే తెలపడం జరిగింది అయితే గతంలో 31 డిసెంబర్ నాడు హాస్టల్లో బీర్లు తాగుతూ పిల్లలు మరియు ఉపాధ్యాయులు పార్టీలు ఎంజాయ్ చేశారని పిల్లలు తెలపడం జరిగింది ఇదంతా జరుగుతున్న పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని తల్లిదండ్రులు మీడియాతో వాపోయారు ఇకనైనా స్పందించి ఉపాధ్యాయునిపై మరియు ప్రిన్సిపల్ పై ఇతర సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు